VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702885

సంపుటి 18 సంచిక 237] విజయవాడ 2—12—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు 58-00
6 నెలలకు	రు. 22-00	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	రు. 14-50
నెలకు	రు. 3-75	రు. 5-00

నాగర్ కోయిల్ స్థానానికి మార్క్సిస్టు అభ్యర్థి పోటీ

కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు

కోయంబత్తూరు, డిసెంబరు 1

నాగర్‌కోయిల్ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు జరిగే ఉప ఎన్నికలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ టి. ఎస్. మణి పోటీ చేస్తున్నారని రాష్ట్ర మార్క్సిస్టు ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు. కమ్యూనిస్టుపార్టీ తమ అభ్యర్థికి బలపరుస్తున్నదని ఆయన తెలియజేశారు.

భూస్వాముల, పోలీసుల, కాంగ్రెస్, అభివృద్ధి నిరోధక జనసంఘ్ పార్టీలకు వ్యతిరేకంగా

వామపక్ష, ప్రజాస్వామిక పార్టీల, అభ్యుదయశక్తుల ఐక్యపోరాటం

కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

హైదరాబాదు, డిశంబరు 1

భూస్వాముల, పోలీసు, కాంగ్రెసు, అభివృద్ధినిరోధక జనసంఘం ముఠాలకు వ్యతిరేకంగా పోరాడడానికి ఐక్యం గావాలని వామపక్ష, ప్రజాస్వామిక పార్టీలకు, సమాజంలో సదుద్దేశాలు గలిగిన ప్రజాస్వామికశక్తులకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు హృదయపూర్వక విజ్ఞప్తి చేసింది.

నవంబరు 27 వ తేదీ నుంచి ఈ రోజు వరకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి యిక్కడ సమావేశమైన సందర్భంగా పై విజ్ఞప్తి చేసింది.

వామపక్ష, ప్రజాస్వామిక పార్టీలు, కమ్యూనిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), రివల్యూషనరీ కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు యూనిటీ సెంటరు, సంయుక్త సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ, ప్రజా పార్టీ, ఇతరప్రజాస్వామికగ్రూపులు, వ్యక్తులు ఉమ్మడిగా ప్రజల కీలక ప్రయోజనాల పట్ల ఐక్యంగా వ్యవహరించాలని సమితి తీర్మానంలో పేర్కొన్నారు.

అభ్యుదయ భావాలకు, సాంఘిక న్యాయానికి యోర్పడిన ప్రమాదం తీవ్రమైనదీ, వాస్తవమైనదీ. వివిధ పార్టీల మధ్య నున్న అభిప్రాయభేదాలను గురించి దర్పణ కొనసాగించుకోవచ్చును. కానీ. కనీస ఉమ్మడి కార్యక్రమంపై ఐక్యకార్యాచరణ మార్గంలో అవి అటంకం కాకూడదని ఆతీర్మానంలో తెలిపారు.

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని, వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యత అవశ్యకతను తెలిపే సమితి పూర్తి తీర్మాన పాఠం ఈ క్రింది విధంగా వుంది:

ఉత్పత్తిలో ప్రతిష్టంభన, పారిశ్రామిక అభివృద్ధికి తిలోదకం, విలయతాండవ మాడుతున్న నిరుద్యోగం, అత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవటంవల్ల రాష్ట్రంలోని ప్రజలఆర్థికస్థితి దుర్భరంగా వుంది, దేశంలో ఆర్థిక సంక్షోభం రాజకీయ అస్థిరత్వం కొనసాగుతున్న దశలో యిది జరుగుచున్నది.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి అవకాశాలు చాలా తక్కువ వున్నాయి.

వనరులను సమకూర్చుకునేందుకు పెట్టుబడిదారులు, భూస్వాముల నుండి సేకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధమైన ప్రయత్నం చేయకుండా తన వర్గ స్వభావాన్ని ప్రకటించింది. పైగా నాల్గవ ప్రణాళికలో మరో రు. 100 కోట్ల అదనపు పన్నులు ప్రజలపై వేయజూస్తున్నది.

ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం వినాయంకాని వుద్దేశంగాని కాదు, పైగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నది. అందువల్లనే ప్రజాస్వాన్యు ఉద్యమాలపట్ల, వామపక్ష శక్తులపట్ల ప్రత్యేకంగా కమ్యూనిస్టులపట్ల నిరంకుశ విధానాలను అవలంబిస్తున్నది.

ఈ విధమైన కలుషిత వాతావరణమైన కాంగ్రెస్ అరాజక వాలనలో తప్పుదారిన బడిన శక్తులు, వ్యక్తిగతమైన దౌర్జన్యానికి, అరాచకత్వానికి పాల్పడుతున్నాయి. ప్రజా వుద్యమాలను అభివృద్ధి పరచేందుకు బదులుగా తప్పుడు పద్ధతులు అవలంబించి అభివృద్ధి నిరోధకులైన ప్రజా శత్రువులను తొడ్పడుతున్నాయి. ఈ దుస్థితిని సాకుగా తీసుకొని ప్రభుత్వం, భూస్వాములు పోలీసుల ద్వారా కొన్ని ప్రాంతాల్లో భీతావహాన్ని సృష్టించారు.

భూస్వాములు హింసాత్మకమైన దౌర్జన్యం పాల్పడుతూ దీనిపై దాడులు సాగిస్తున్నారు. తుదకు వ్యావసాయ కార్మికులను, షెడ్యూల్డు కులాలు, వెనుకబడ్డ తరగతులవారిని పాశవికంగా హత్యలు జరపడం మన రాష్ట్రంలో సర్వసామాన్యమైపోయింది.

మితవాద అభివృద్ధి నిరోధకశక్తుల భీతి కల్గించేవిధంగా పెంపొందుతున్నాయి.

1967 సార్వత్రిక ఎన్నికలలో శాసనసభలో తన ప్రాతినిధ్యాన్ని పెంచుకొన్న స్వతంత్ర పార్టీ ఇంకా తన బలాన్ని పుంజుకునేందుకు మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను సమీకరిస్తున్నది. ఇటీవల పట్టభద్రుల నియోజకవర్గాలలోనూ, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలోనూ జరిగిన ఎన్నికల్లో జనసంఘం గెలుపును హేతుబద్ధంగా తీసుకోవాలి.

(మిగతా 2 వ పేజీలో)

పెత్తందార్ల ప్రయోజనాలను రక్షిస్తున్న ప్రభుత్వ వైఖరిపై విమర్శ

సైన్సు కళాశాల విద్యార్థుల నిరవధిక సమ్మె

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో

హైదరాబాదు, డిసెంబరు 1

ఇటీవల విధించిన లేబొరేటరీ ఫీజుకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయ సైన్సు కళాశాల విద్యార్థులు నేటికి గత 5 రోజులుగా నిరవధిక సమ్మె సాగిస్తున్నారు.

నవంబరు 27 వ తేదీన సైఫాబాదు సైన్సు కళాశాల విద్యార్థులుకూడ ఈసమ్మెలో జేరారు.

నిన్న విశ్వవిద్యాలయ సైన్సు కళాశాల విద్యార్థులు నికింద్రాబాదు సైన్సు కళాశాలకు ఊరేగింపుగా వెళ్ళారు. వెంటనే ఆ కళాశాల విద్యార్థులు సమ్మెలో జేరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఇతర కళాశాలల విద్యార్థులు రేపు సమ్మెలో జేరనున్నారు.

లండన్—సిడ్నీ కారు పందెం

బొంబాయికి మెరిసిడెస్ కారు చేరిక

బొంబాయి, డిసెంబరు 1

లండన్—సిడ్నీ కార్ల పరుగు పందెంలో పాల్గొన్నకార్లలో మైకేల్ టేలర్ నడుపుతున్న మెరిసిడెస్ కారు నేడు ఢిల్లీనుండి బొంబాయికి ప్రారంభించిన ఎడుగులో బొంబాయి కంట్రోలు పాయింటుకు ముందుగా చేరుకున్నది.

ఈ ప్రదేశానికి గంటకు 116 కిలోమీటర్లు అనగా 63 మైళ్ళ వేగంతో సాయంత్రం 3-05 గంటలకు చేరుకున్నది.

ఈ కారును నడిపిన టేలర్ పి. టి. ఐ. తో మాట్లాడుతూ, ఢిల్లీనుండి చాలా అద్భుతంగా కారును తోలానని అన్నారు. రోడ్లు చాలా దాగున్నాయి. కొన్నిచోట్ల రద్దీగావున్న కారు తోలేందుకు చాలా చక్కని ఏర్పాట్లు ఉన్నాయని అన్నారు.

ఢిల్లీనుండి ఈ రోజు రాత్రి 12-37 గంటలకు టేలర్ కారు బయలుదేరి 880 మైళ్ళు 14 గంటల 38 నిమిషాలలో పూర్తి చేసింది. అనగా గంటకు సగటున 58 మైళ్ళ చొప్పున ప్రయాణించింది.

నాసిక్ వరకు 62½ మైళ్ళ చొప్పున రోడ్డు బాగుగలేనిచోట్ల గంటకు 35 చొప్పున ప్రయాణం సాగింది.

నిన్న భారత భూభాగంలోని హుస్సేనివాలా చెక్‌పోస్టు వద్దకు కూడ మైకేల్ టేలర్ నడుపుతున్న కారు ముందుగా చేరుకున్నది.

పరుగులో ప్రమాదాలు

ఆగ్రా, సికంద్రల మధ్య ఈ రోజు వుదయం రోజర్ షెప్పర్డు (బ్రిటిష్) నడుపుతున్న కారు 20 అడుగుల గుంటలో పడిపోయింది. వారిరువురు గాయాలు తగిలాయి. కారుపూర్తిగా ధ్వంసమైపోయింది. లెవల్ క్రాసింగ్ మలుపువద్ద ఈ ప్రమాదం జరిగింది.

మరో ప్రమాదం హరిపర్వత్ వద్దజరిగింది, అక్కడ ఒక కారు పరుగువందాన్ని చూడ వచ్చినవారిని ఢీకొనిఅరుగురునిగాయపరిచింది

డ్రైవర్ కారును ఆపి బయటికి వచ్చి, పోలీసు అధికారులతో కరచాలనంచేసి తిరిగి పరుగులో పాల్గొన్నారు.

జోండ్-6 చే చంద్రుని ఫొటోలు

టాస్ వెల్లడి

మాస్కో, నవంబరు 30

చంద్రుని చుట్టిన జోండ్-6 వ్యోమనౌక చంద్రుని కి 3300, 11000 కిలో మీటర్ల దూరంనుండి చంద్రుని ఫోటోలు తీసిందని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

భూమినుండి కనపడే పశ్చిమభాగంలో సహా మొత్తం చంద్రుని చిత్రం యీ ఫోటోల్లో వున్నాయనీ తెలిపింది.

ఈ ఫోటోలు కందకాలు, జలాలను భూమి స్పష్టంగా తెలియచేస్తున్నాయని టాస్ తెలిపింది.

మేఘాలలోనిండిన అనేక భూమి చిత్రాలను జోండ్ - 6 తీసిందని తెలిపింది.

భూమి యొక్క పగటి రాత్రి మధ్య వున్న విభజన రేఖనుగూడా ఫోటోలు తీసిందని తెలిపింది.

చంద్రునికి సంబంధించిన మూడు ఫోటోలను మాస్కో పత్రికలలో ప్రచురిస్తామని టాస్ తెలిపింది.

దక్షిణ వియత్నాం

గ్రామీణప్రాంతాల్లో విప్లవ పరిపాలన

హానోయ్ రేడియో ప్రకటన

హాంకాంగ్, నవంబరు 30

దక్షిణవియత్నాంలోని గ్రామీణ ప్రాంతాలలో జాతీయ విముక్తి సంఘటన నాయకత్వాన 1700 గ్రామాలలో విప్లవ పరిపాలనను ఏర్పాటు చేసినట్లు నేటిరాత్రి హానోయ్‌రేడియో ప్రకటించింది.

దక్షిణ వియత్నాం. తూర్పు, మధ్య, పశ్చిమ ప్రాంతాలలోని రాష్ట్రాలలో ప్రజలు ఎన్నుకున్న విప్లవ పాలకులు ఒక రోజులోనే దక్షిణవియత్నాం కీలు బొమ్మ ప్రభుత్వం స్థానంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన స్థితిలో ఉన్నారనికూడ హానోయ్ రేడియో తెలిపింది.

మేధావులు, మహిళలతోసహా జనాభాలోని ప్రతి వర్గంనుంచి వచ్చిన ప్రతినిధులతో కూడిన జాతీయ విముక్తి సంఘటనకు విప్లవ పరిపాలనలు పిలుపిచ్చారు. సంఘటన నిబ్బం దిలో మేధావులు, మహిళలు 40 శాతం వున్నారు.

విప్లవ పాలకుల చర్యలు సైగాన్ ప్రభుత్వంతో సమానంగా ఉన్నాయని. వైద్య, విద్య, లెజిస్లేటివ్ కార్యకలాపాలను వారు అభివృద్ధిచేస్తున్నారని, వియత్నాంగ్ ఆక్రమిత ప్రాంతాలలో న్యాయ స్థానాల సంబంధమైన కార్యకలాపాలను కూడా సాగిస్తున్నారని హానోయ్ రేడియో వెల్లడించింది.

రక్షణ సదుపాయాలు, ప్రజల దైనందిన జీవితానికి సంబంధించిన పనులను జాతీయ విముక్తి సంఘటన కమిటీలు, ప్రతినిధివర్గాలు చూస్తున్నాయి.

అంతర్‌రాష్ట్ర ఆడ దొంగలముఠా పట్టివేత

విజయవాడ, డిసెంబరు 1

అంతర్‌రాష్ట్రీయ ఆడదొంగల ముఠాను పోలీసులు విజయవాడ తీసుకవచ్చారు.

ఈముఠాలో అందరూ స్త్రీలే. వారుసాధారణంగా రైళ్ళలో దొంగతనాలు చేస్తుంటారు. వారి కేంద్రం విజయవాడ అని చెప్పబడుతున్నది. వీరు రైళ్ళలో ఢిల్లీ, హౌరా, బరోడా, సూరత్, అహ్మదాబాద్‌ల మధ్య దూర ప్రయాణాలు చేస్తున్న ప్రయాణీకులతో పరిచయాలు చేసుకుని వారు నిద్రపోతున్న, సమయంలో విలువైన వస్తువులు పట్టుకుని దిగిపోతుంటారు.

గత 12 ఏళ్ళుగా ఈముఠా ఈవిధంగా దొంగతనాలు చేస్తున్నదట. ఈ విధంగా నాడు లక్ష రూపాయలకు పైగా విలువైన సామాన్లను దొంగిలించారట.

ఈ ముఠాలోని కమలమ్మ, వల్లి, పుష్ప అనే 35 సంవత్సరాల మహిళలను సరసఅనే 11 సంవత్సరాలబాలికను విజయవాడ పోలీసు రక్షణతో తీసుకవచ్చారు. దొంగుతనాలు పోలీసుసర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి.వి. విక్టర్ వారితోపాటు వచ్చారు. వారిని గుర్తించడంకోసం విజయవాడ తీసుకు వచ్చారు.

జైపూర్‌లో

రెండు వేలమంది మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

జైపూర్, డిసెంబరు 1

కనీస వేతనాలకోసం సిఫారసు చేసిన కనీస వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ 2 వేలమంది పట్టణ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు ఎన్నటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

మున్సిపల్ కౌన్సిల్ అధికారులతో కార్మిక సంఘం చాయులు జరిపిన చర్చలు విఫలమయ్యాయి.

సంప్రదింపుల కార్యక్రమం జరుగుతున్న దశలో కార్మికులుసమ్మెకు పూనుకోవడం చట్టవిరుద్ధమని మున్సిపల్‌కౌన్సిల్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

పెంచినకరువుభత్యాన్ని 1967 ఫిబ్రవరి నుంచి అక్టోబరువరకు రొక్కరూపేణా చెల్లించాలనికూడ కార్మికసంఘం డిమాండ్ చేస్తున్నది.

పెట్టుబడి పెంపుకై 10 కంపెనీలకు అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 1

రు. 1.41 కోట్లరూపాయల పెట్టుబడి పెంచుకోవడానికి 10 కంపెనీలకు ప్రభుత్వం అనుమతిలభించింది. అందులో 8 కంపెనీలు రు. 63.45 లక్షలకుపైగా బోనసు వాటాలను విడుదల చేశాయి.

బోనసువాటాల మొత్తం రు. 64 వేలు, రు. 28 లక్షల మధ్యలో పెరిగింది.

పై అనుమతి 12 మాసాలకు మాత్రమే లభించింది.

జోర్డాన్‌లో చంద్రుని ఫొటోలు

టాస్ వెల్లడి

మాస్కో, నవంబరు 30

చంద్రుని చుట్టిన జోండ్-6 వ్యోమనౌక చంద్రుని కి 3300, 11000 కిలో మీటర్ల దూరంనుండి చంద్రుని ఫోటోలు తీసిందని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

భూమినుండి కనపడే పశ్చిమభాగంలో సహా మొత్తం చంద్రుని చిత్రం యీ ఫోటోల్లో వున్నాయనీ తెలిపింది.

ఈ ఫోటోలు కందకాలు, జలాలను భూమి స్పష్టంగా తెలియచేస్తున్నాయని టాస్ తెలిపింది.

మేఘాలలోనిండిన అనేక భూమి చిత్రాలను జోండ్ - 6 తీసిందని తెలిపింది.

భూమి యొక్క పగటి రాత్రి మధ్య వున్న విభజన రేఖనుగూడా ఫోటోలు తీసిందని తెలిపింది.

చంద్రునికి సంబంధించిన మూడు ఫోటోలను మాస్కో పత్రికలలో ప్రచురిస్తామని టాస్ తెలిపింది.

ముర్రార్జీ దేశాయికి విద్యార్థుల చెంపపెట్టు

ప్రసంగం కొనసాగనిస్థితి: సభాస్థలివిడిచేంతవరకు నినాదాలు

రాజకోట, నవంబరు 30

ఫీజు హెచ్చింపుకు నిరసనగా సమ్మె చేస్తున్న విద్యార్థులు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి ప్రసంగాన్ని కొనసాగనీయకుండా నినాదాలు చేయటంతో తన ప్రసంగాన్ని మురార్జీదేశాయి ఆపుదేసుకొనవలసి వచ్చింది.

శ్రీ మురార్జీదేశాయి కష్టం మీద 10 నిమిషాలు మాత్రమే ప్రసంగించ గలిగారు. తరువాత విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. విద్యార్థులను అణచేందుకుపోలీసులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మురార్జీ దేశాయి ప్రసంగాన్ని కొనసాగనీయకుండా చేయటంలో ప్రత్యేకంగా విద్యార్థినులు ప్రధానపాత్రను వహించారు.

నల్లజెండాల ప్రదర్శనలు జరుపుతామని నిన్న విద్యార్థులు ప్రకటించి నందువలన ఉక్కు శిరస్త్రాణాలను ధరించిన పోలీసులు బహిరంగ స్థల ప్రదేశంలో కట్టుబిట్టంగా కాపలా కాశారు.

అయినప్పటికి ముందుగానే ముఖ్యమైన ముందు సీట్లను ఆక్రమించుకున్న విద్యార్థులు శ్రీ మురార్జీ తన ప్రసంగాన్ని ఆపుటకు బయటికి వెళ్ళేంతవరకు నినాదాలు చేశారు.

గాంధీ శత జయంతి ఉత్సవం సందర్భంగా రాష్ట్రీయశాలలో ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సందర్భంలో ఈ సంఘటన జరిగింది.

గాంధీ శతజయంతి ఉత్సవాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, సౌరాష్ట్రలోని వివిధ ప్రాంతాలలో జరుగతున్న విద్యార్థుల ఆందోళన విషయమై ప్రస్తావించటంతో విద్యార్థులు మురార్జీ ప్రసంగానికి అడ్డు తగిలారు.

ఫీజులు పెంచటం సబబు అయినదో కాదో నిర్ణయించటం తనకు ఇష్టం లేదని మురార్జీ అనటంతో వేదికకు పది గజాల దూరంలో కూర్చున్నవిద్యార్థి "నాకుఅవినయం ఏమి తెలియదని నేను చెప్పదలచు కున్నాను" అని అరిచారు. దానితో విద్యార్థులందరు పెద్ద పెట్టున అల్లరి ప్రారంభించి మురార్జీ ప్రసంగాన్ని కొనసాగించ నీయకుండా చేయగలిగారు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నికలో కామరాజ్ పోటీ

పత్రికా గోష్ఠిలో వెల్లడి

నాగర్‌కోయిల్, డిసెంబరు 1

నాగర్ కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికలో తను కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిశ్చయించుకొన్నానని మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నే డిక్కడ పత్రికలవారికి చెప్పారు.

కన్యాకుమారి జిల్లా ప్రజల, జిల్లాకాంగ్రెస్ కమిటీ కోర్కెలకు అనుగుణ్యంగా తాని పోటీ చేస్తున్నానని అన్నారు.

శ్రీ చావన్‌కు నల్లజండాల ప్రదర్శన

మద్రాసు కమ్యూనిస్టుపార్టీ సన్నాహాలు

సేలం, నవంబరు 30

కేంద్ర హోంమంత్రి శ్రీ వై.బి. చావన్ డిసెంబరు 15 న జరిపే మద్రాసు పర్యటన సందర్భంగా నల్లజెండాల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మద్రాసురాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది.

సెప్టెంబరు 10 న జరిగిన కేంద్రోద్యోగుల సమ్మె సందర్భంగా ఉద్యోగులపై తీసుకొన్న వగసాధింపు చర్యలకు నిరసనగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయాలని మద్రాసు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నేడిక్కడనిర్ణయించింది.

ఇస్కస్ మహాసభకు విరాళాలు

రాజమండ్రి, నవంబరు 28

ఆంధ్రప్రదేశ్ ఇస్కస్ 8 వ మహాసభల సందర్భంలో ఒక సానుభూతిపరుడు రు 100, సుశృత నర్సింగ్ క్లినిక్ రు 20; శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు రు 116, శ్రీ తమ్మినీడి సుబ్బారావు (భారత మోటార్స్) రు. 116-శ్రీ బోడి నెట్టి పర్వంరాజు రు. 25- అనేపియార్ రు. 58 - మాదిరెడ్డి నరసింహారావు అండ్ సన్స్ రు. 58 - విరాళం ఇచ్చారు.

మద్రాసులో డి. ఎమ్. కె. ఉత్సవాలు

మద్రాసు, డిసెంబరు 1

మద్రాసు రాష్ట్రాన్ని "తమిళనాడు" అని పేరు మార్చిన సందర్భాన్ని పురస్కరించుకొని పాలకపార్టీ అయిన డి. యమ్. కె. నేడు ఉత్సవాలు జరుపుకొన్నది.

రాష్ట్ర వ్యాపితంగా బహిరంగసభలు జరిగాయి.

మంత్రి భాస్కరరెడ్డి కారుకు బాలిక బలి

ఖమ్మం, డిసెంబరు 1

భద్రాచలంలో మొక్కు తీర్చుకుని వస్తున్న రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి కారు క్రింద నేడు ఒక లంబాడి బాలికపడి మరణించింది.

ప్రమాదం జరిగినఅనంతరం మంత్రి, కారును, బాలికను వదలివేసి ఆ దారినిపోతున్న ఆర్. టి. సి. బస్సులో ఎక్కి వెళ్ళిపోయారు. ఈ సంఘటన ఇక్కడకు దగ్గిరలోవున్న భగవన్నాయక తండావద్ద జరిగినది. కారుక్రిందపడి మరణించిన బాలికవయస్సు 10 సంవత్సరాలు.

తరువాత మంత్రి ప్రయాణిస్తున్న ఆర్. టి. సి. బస్సు మధ్యలో చెడిపోగా వేరొక బస్సుద్వారా మంత్రి హైద్రాబాద్ చేరుకున్నారు.

శ్రీ బుల్లెయ్య పదవీస్వీకారం

ఆంధ్ర విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా

విశాఖపట్నం, డిసెంబరు 1

ఆంధ్ర విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్‌గా శ్రీ ఎస్. బుల్లెయ్య నిన్న ఐక్యత పదవీస్వీకారం చేశారు.

ఆయనకు విమానాశ్రయంలో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, విద్యార్థులు స్వాగతం చెప్పారు.

శ్రీ బుల్లెయ్య, ఆయన సతీమణితో సహా నిన్న ఇక్కడకువచ్చారు. అనంతరం ఆయన కేంద్ర నౌకా శాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావును కలుసుకుని ముచ్చటించారు. శ్రీ బుల్లెయ్య నిన్న జరిగిన సిండికేట్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్మిక జాతీయ కమిషన్ సమావేశం

డిసెంబరు 5 నుండి 7 వరకు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

కార్మిక జాతీయ కమిషన్ సమావేశం డిశంబరు 5 నుండి 7 వ తేదీవరకు జరుగుతుంది.

హోం వ్యవహారాలమంత్రిత్వశాఖ, ఆర్థిక శాఖ కార్యదర్శులు, వివిధ రాజకీయ వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, భారతీయ సాంఘిక సంస్థలు యిచ్చిన సాక్ష్యాలను రికార్డు చేసేందుకై యీ సమావేశం జరుగుతుంది.

14 కేంద్ర మంత్రిత్వ శాఖల, వారి ఆధ్వర్యంలో వున్న ప్రభుత్వరంగ సంస్థల, శాఖల ఆధారాలను కమిషన్ యిప్పటికే రికార్డు చేసింది, జనవరిలో ప్రణాళికా సంఘ ఆధారాలను యీ కమిషన్ రికార్డు చేస్తుంది.

శాంతి సమైక్యతలు విలసిల్లే ప్రపంచ నిర్మాణానికి కృషి

అంతర్జాతీయ భౌగోళిక మహాసభలో ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, డిశంబరు 30

వినాశకర పద్ధతులనుండి ప్రపంచాన్ని రక్షించడానికి శాంతి, ఐక్యతలతో మానవులు తమ జీవనయాత్ర కొనసాగించడానికి వీలు కలిపించే పరిస్థితులను సృష్టించడానికి శాస్త్రజ్ఞులు రాజకీయ నాయకులు కలసి కృషిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

తమచుట్టూ వున్న పరిసరాలను ప్రపంచాన్ని మార్పు చేయడమే భూగోళ శాస్త్రజ్ఞుల కర్తవ్యమనీ, తమ పరిసరాలను విస్మరించి వాటినుండి వేరుబడిపోయి పనిచేసినా, ప్రపంచానికి అవసరమైనా శాస్త్రీయేతర అవసరాలను నిర్లక్ష్యం చేసినా ప్రమాదం సంభవిస్తుందని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ భూగోళశాస్త్రజ్ఞులను హెచ్చరించారు.

ప్రపంచమంగా ఆసియా భూభాగంపై జరుగుతున్న అంతర్జాతీయ భోగోళ శాస్త్రజ్ఞుల మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని ఈ హెచ్చరిక చేశారు.

మహాసభకు 75 దేశాలనుండి 1300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతినిధులకు, ప్రేక్షకులకు స్వాగతం చెబుతూ యీ మహాసభకు ఎంతో ప్రాముఖ్యత వుందని అన్నారు.

తమ తమ ప్రయోజనాలకే శాస్త్రజ్ఞులు పరిమితమైవుంటే ప్రమాదమని అన్నారు.

ప్రధాని తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"ఏమీ తెలియని వ్యక్తిగా విజ్ఞాన శాస్త్రంలో పనిచేసే శాస్త్రజ్ఞునికి నేను యెలా సహాయిస్తున్నానని మీరు అడగవచ్చు. జీవితమే ఒక విజ్ఞాన శాస్త్రం. ప్రతిమనుషుని యొక్క భవిష్యత్తులో తన సహోదరుని భవిష్యత్తు అతి సన్నిహితంగా ముడిపడి వుంటుంది. ఎందుచేతనంటే ప్రపంచాన్ని మార్చే విజ్ఞానం ఒకశాస్త్రజ్ఞునికిపుంటేదానినితరచుగా రాజకీయవాది ఉపయోగించుకొంటాడు.

ఈ విజ్ఞానాన్ని వినాశకర ప్రయోజనాలకు ఉపయోగించాలాలేదా నిర్మాణ యుతమైన ప్రయోజనాలకు ఉపయోగించాలా అన్న సమస్య యిక్కడ ఉత్పన్నం అవుతుంది.

విజ్ఞాన శాస్త్రాన్ని ఉద్రిక్తతలు తగ్గించడానికి ఉపయోగించాలి. శాంతి సాధనకు విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించాలి."

అధ్యక్షోపన్యాసం

తమ అధ్యక్షోపన్యాసంలో ప్రొఫెసర్ ఎస్. పి. ఛటర్జీ మాట్లాడుతూ, ఈ అర్థిక ప్రణాళిక రూపొందించడంలో భూగోళ శాస్త్రజ్ఞులపాత్ర ప్రముఖ్యమైందనీ, 1956 లో ప్రారంభమైన నేషనల్ అట్లాస్ అర్గనైజేషన్ భారత్ వనరుల అభివృద్ధి పథకానికి చాల సహాయపడింది అన్నారు.

1957లో ఈ సంస్థ తొలి సారిగా జాతీయ, సాంఘిక, ఆర్థిక విషయాలను తెలిపే అట్లాస్‌ను తయారు చేసిందని ఆయన చెప్పారు.

తొలుత ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రి తమ స్వాగతోపన్యాసంలో విజ్ఞాన శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాల ఆవశ్యకతను వివరించారు.

"ప్రపంచ శాంతికి ప్రమాదం జనాభా కాదు"

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ప్రపంచ శాంతికి, పెరిగిపోతున్న జనాభా కన్నా కృత్రిమంగా ఏర్పరచిన వాణిజ్య అంక్షల మూలంగా ప్రమాదం ఏర్పడుతుందని నేడు ఇక్కడ జరిగిన ప్రపంచ భూగోళ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి అయ్యే సరుకులపై, అభివృద్ధిచెందిన దేశాల మార్కెట్లలో గల అంక్షలే యిందుకు కారణమన్నారు.

ప్రపంచంలోగల పనరులు నేటి జనాభా అయిన 33660 లక్షల మందికి తిండి, బట్ట, వుండటానికి యిల్లు సమకూర్చే స్థితిలో వున్నాయి. జనాభా అభివృద్ధి రేటు శాతం 1.9 శాతం పెరిగినా ప్రస్తుతమున్న వనరులు సరిపోతాయి అని 24 వ అంతర్జాతీయ భూగోళక మహాసభ అధ్యక్షోపన్యాసంలో ప్రొఫెసర్ ఎస్. పి. ఛటర్జీ పేర్కొన్నారు.

విశాలాంధ్ర

1968, డిశంబరు 2 సోమవారం

వ్యవసాయఆదాయపుపన్ను

వ్యవసాయ ఆదాయాలపై పన్ను వేయాలన్న ప్రణాళికా సంఘ సూచనను రాష్ట్ర ముఖ్యమంత్రులు వ్యతిరేకించారని ఢిల్లీ వార్తలు తెలుపుతున్నాయి. కేరళలో మినహా తక్కిన అన్ని రాష్ట్రాలలోనూ భూస్వామ్య వర్గాల ప్రతినిధులే ముఖ్యమంత్రులుగా వున్నారు. "తమకు మాలిన ధర్మంమొదలుచెడ్డ బేరమన్న" చందంగా ముఖ్యమంత్రులు వ్యవహరించడంలో ఆశ్చర్యమేమీ లేదు!

స్వాతంత్ర్య సుపార్జనానంతరం మొదటి రెండు ప్రణాళికల సమయంలోనూ వ్యవసాయ సంస్కరణలను గురించి కాంగ్రెసు అధినేతలు ఎన్నో తీయని కబుర్లు చెప్పారు. కుమారప్ప కమిటీ ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి, కమతాలకు గరిష్ట పరిమితిని నిర్ణయించాలంది. రెండు కుటుంబ కమతాలకు మించిన భూమి వున్న భూస్వాముల అదనపు భూమిని స్వాధీనం చేసుకుని, భూమిలేని వ్యవసాయదారులకు, బీద రైతాంగానికి పంచాలని సిఫార్సు చేసింది. కౌలుదార్లకు సాగుచేసే భూమిపై హక్కు వుండాలని స్వాతంత్రోద్యమం నాటి నినాదాన్ని పునరుల్లేఖించింది.

కాని కుమారప్ప కమిటీ సూచనలన్నిటిని రాష్ట్రాలలో కాంగ్రెసు పేరుతో పెత్తనం చేస్తున్న భూస్వాముల మంత్రివర్గాలు బుట్టదాఖలు చేశాయి. కౌలుదారి శాసనాలను చేస్తున్నట్లుగా నటించుతూ, కౌలుదార్లను సాగుచేసే భూములనుండి తొలగించేందుకు భూస్వాములకు పోలీసు మద్దతు యిచ్చాయి. ఈ విధంగా భూసంస్కరణలను గురించి ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నిటినీ రాష్ట్ర మంత్రివర్గాల్లో తిష్టవేసిన భూస్వాములు భగ్నం చేశారు.

ఉదాహరణకు తెలంగాణా రైతాంగ పోరాటం విజృంభించిన సమయంలో హైదరాబాద్ మంత్రివర్గం వ్యవసాయ ఆదాయపు పన్నును విధించింది. కాని తగినంత ఆదాయం లేదనే సాకుతో కాంగ్రెసు మంత్రివర్గమే తర్వాత దానిని రద్దుచేసింది.

వ్యక్తులు మారినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వాలపై భూస్వామ్య వర్గాలే పెత్తనం చేస్తున్నాయి. అందుచేతవారు వ్యవసాయ ఆదాయపన్నును సహజంగానే వ్యతిరేకించుతారు.

ప్రస్తుత భూమిశిస్తు విధానం అన్యాయంగావుంది. కుటుంబ పోషణకు చాలని రైతాంగంకూడ పరోక్ష పన్నులతోబాటుగా భూమిశిస్తును చెల్లించవలసి వస్తున్నది. బీదరైతాంగంపై పన్ను రద్దుచేసి, ఆదాయాన్ని అనుసరించి క్రమానుసారంగా హెచ్చుపన్ను రేటును విధించడం సులభంగా వుంటుంది.

ప్రణాళికా సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం నిజాయితీ వున్నప్పటికీ భూస్వాముల ప్రతినిధులైన రాష్ట్ర ముఖ్యమంత్రులకు తలవంచరాదని హెచ్చరించు తున్నాం. బీద రైతాంగంపై పన్నుల భారం తగ్గించి, వ్యవసాయాదాయాలపై అభివృద్ధి క్రమానుసారంగా ఆదాయపుపన్ను విధించాలి.

"తిరుమల టెలివిజన్!"

తిరుపతి వెంకటేశ్వర స్వాములవారు ఆధునిక ప్రచార సాధన ప్రక్రియలన్నిటినీ వినియోగించుకుంటున్న దేవుళ్ళలో అగ్రగణ్యులు! నిత్యం జరిగే పూజా పునస్కారాలను 'టెలివిజన్' ప్రసారంద్వారా, తిరుపతి విచ్చేసి ముడుపు చెల్లించలేనందున ఆలయంలో ప్రవేశం దొరకని భక్తులుక్కూడ,దర్శనభాగ్యం లభింపజేసే ప్రతిపాదన ఒకటి వుందని దేవాదాయమంత్రి ఆంధ్ర శాసన సభలో వెల్లడించారు.

తిరుమల దేవుడు కాశీమొదలు కన్యాకుమారి వరకు వున్న అన్ని దివ్యక్షేత్రాలలోనూ సత్రాలను నిర్మించి, అచటికి వేంచేసిన భక్తులను తిరుపతికొండకు రావలసిందిగా ఆహ్వానించుతున్నారు. రేడియో ప్రసారాల్లో ప్రముఖభాగాన్ని ఆకట్టుకున్నారు. అన్ని ప్రముఖ పట్టణాలనుండి డైరెక్టు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసుకున్నారు. ఆర్. టి. సి. బస్సు డిపోలలో ప్రత్యేక గదుల్లో దివ్యదర్శన మిప్పించుతూ భక్తులకళ్ళు మిరుమిట్లుకొల్పుతున్నారు. స్వయంగా ఖర్చు భరించి, మీటరు గేజ్ రైలును బ్రాడ్‌గేజ్‌గా మార్పించుకున్నారు.

అలాంటి తిరుపతి దేవునికి 'టెలివిజన్' కూడ ఏర్పాటైతే, ఆయన కీర్తి కిరీటంలో మరొక వజ్రం వెలసినట్లుగానే. "ఆపద మొక్కుల" కొరకు ఆయనను దర్శించే భక్తకోటి యావత్తూ కీర్తించుతారనడంలో సందేహం ఏముంది?

ఐతే, దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడనే, నానుడి వుంది. అలాగే తిరుమలస్వామి పూజా పునస్కారాలను టెలివిజన్ ద్వారా భక్తులకు దర్శన మిప్పిస్తే వాటి పవిత్రతకు కళంకం కలుగుతుందని ఆగమ పండితులు అభ్యంతరం చెబుతున్నారట! అందుచేత దేవాదాయ మంత్రిగారి సచ్చింతకు, 'పానకంలో పుడకలాగా' బెడద వచ్చిపడిందట!!

"పూర్వం హరిజనులకు అద్దాలద్వారాదేవదర్శన" మిప్పించే వారని సోదాహరణంగా పూర్వచరిత్రను ఉల్లేఖించి, శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆగమపండితుల అభ్యంతరాన్ని పూర్వపక్షం చేశారు. ఐతే ఒకటే చిక్కు మిగిలివుంది.

ప్రస్తుతం దేశంలో అన్నిచోట్ల చీకటి వ్యాపారం ముమ్మరంగా వున్నట్లే, తిరుమల క్షేత్రంలో కూడ ఆలయ ప్రవేశానికి చీకటి ముడుపులు చెల్లించక తప్పడంలేదు. వాటిద్వారా లాభం పొందే ప్రబుద్ధులకు నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధపడితే తిరుమల టెలివిజన్ ప్రాజెక్టుకు ఎలాంటిఅభ్యంతరం వుండదేమో? ఏడుకొండలవాడు మాత్రం కలికాల ధర్మాన్ని పాటించక తప్పుతుందా!

కర్నూలు బస్సుల జాతీయకరణ

శ్రీ రాజశేఖర్ లేఖపై శ్రీ కాట్రగడ్డ దుష్ప్రచారంలోని బండారం

కేంద్రసెక్రటేరియట్‌కు వ్రాసిన లేఖ పూర్తిపాఠం

విశాలాంధ్ర సంస్థల నిర్వహణలో స్వార్థంతో అవకతవకగా వ్యవహరించినందుకుగాను కమ్యూనిస్టుపార్టీ నుండి బహిష్కరించబడిన శ్రీకాట్రగడ్డ రాజగోపాలరావు ఆత్మస్తుతిపర నిందకుపూనుకున్నారు.రాష్ట్ర కార్యదర్శిశ్రీనీలం రాజశేఖరరెడ్డి "బంధుప్రీతి"తో అన్నగారైన సంజీవరెడ్డిని బలపరచినట్లుగా ఒక అభాండాన్ని సృష్టించారు.

అందుకొరకు కేంద్రపార్టీ కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావుగారు వ్రాసిన జాబును నవంబరు 17 వ తేదీన హనుమంతరాయ గ్రంథాలయ హాల్లో జరిగిన సభలో రాజగోపాలరావు ప్రదర్శించడంకూడా జరిగింది. నవంబరు 22 తేదీ సంచికలో "జ్వాల" పై జాబు ఫొటోస్టాట్‌ను ప్రకటించి, నిందారోపణలు నిజమైనట్లుగా ఉత్తర సాక్ష్యం వలికింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి రాజశేఖరరెడ్డి కేంద్ర పార్టీ సెక్రటేరియట్‌కు ఈవిషయమై వ్రాసిన జాబును యథాతథంగా ప్రకటించు తున్నాం. కర్నూలు బస్సుయజమానులకు అనుకూలంగానూ జాతీయకరణకు వ్యతిరేకంగానూ సుప్రీం కోర్టు యిచ్చిన జడ్జిమెంటు స్వభావాన్ని గురించి రాష్ట్ర కార్యదర్శి తమ అభిప్రాయాలను కేంద్ర పార్టీకి తెలిపారు. సంజీవరెడ్డికి వ్యతిరేకంగా పై తీర్పును బస్సుల జాతీయకరణ పనికిరాదని వాదించే స్వతంత్రపార్టీ వగైరా సహజంగానే వినియోగించుకుంటాయి. జాతీయకరణనుబలపరచేవారుకూడ పై వారితో చేతులు కలపడం సరికాదనీ, అదే సందర్భంలో రాజమండ్రి పేపరుమిల్లు, ఉక్కు పరిశ్రమను ప్రయివేటు రంగానికి దఖలు చేయాలన్నందుకు సంజీవరెడ్డిని ఖండించాలనీ రాష్ట్ర సమితి కార్యదర్శి స్పష్టం చేశారు.

ఇలా రాజకీయంగా సరైన అభిప్రాయాన్ని వెల్లడించడమే "బంధుప్రీతిగా" చిత్రించడం రాజగోపాలరావుకు తగదు; ఆయన కొమ్ము కాచిన 'జ్వాల' పత్రిక సంపాదకులు తమ అభాండాలు రుజువైనట్లుగా విర్రవీగడం వారి దుర్బుద్ధికే నిదర్శనం కాగలదు.

1964 సెప్టెంబరు 26 వ తేదీన రాజశేఖరరెడ్డిగారు జాబు వ్రాయగా, కేంద్రపార్టీ కార్యదర్శి సమాధానాన్ని 29వ తేదీన వ్రాశారు. కేంద్ర సెక్రటేరియట్ 23 తేదీనే సమావేశమై పై సమస్యపై నిర్ణయాన్ని చేసినందున రాజశేఖరరెడ్డిగారి జాబు ప్రభావం కేంద్ర సెక్రటేరియట్ నిర్ణయంపై వుందని ఆరోపించేందుకు కూడ ఎలాంటి ఆస్కారం లేదు.

సహృదయులైన పాఠకుల తీర్పుకు ఈ విషయాన్ని వదలుతున్నాం. సం॥

భారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్‌కు

ప్రియమైన కామ్రేడ్స్,

సుప్రీం కోర్టు తీర్పు ఆధారంతో శ్రీ సంజీవరెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలనే డిమాండ్ 50 మంది పార్లమెంటు సభ్యులు చేసినట్లు ఇటీవల పత్రికల్లో చూచాము. మన పార్లమెంటు సభ్యులు గూడా ఈ పత్రంలో సంతకం చేసినట్లు చెప్పబడింది.

ఆయన తొలగింపును డిమాండ్ చేయటానికి ఇది సమంజసమైన సమస్యకాదని నాకు కనిపిస్తోంది. దీనికి సంబంధించిన సమస్యను గురించి మన పార్లమెంటు సభ్యులు ఎరుగుదు లేక తెలియదు.

రోడ్డు రవాణా కార్పొరేషన్ (ఆర్. టి. సి.) నెల్లూరులో బస్సు రూట్లను జాతీయం చేయాలని ప్లాను వేసుకుంది. సాధారణ ఎన్నికల అనంతరం, శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కర్నూలు బస్సులను ముందు జాతీయం చేయటానికి వరుస క్రమాన్ని మార్చటంజరిగింది. దీనిపై కర్నూలుబస్సుయజమానులు-ముఖ్యంగా పెద్ద సంఖ్యలో బస్సులున్నఎం.జి. బ్రదర్సుకోర్టుకు వెళ్ళారు. సంజీవరెడ్డి ప్రత్యర్థి గ్రూపు వారు సంబంధించిన వాళ్ళు కావటంవల్ల తమపై పగసాధింపు దృష్టితో నెల్లూరుకు బదులు కర్నూలును ఎన్నికచేయటం జరిగిందని వారి వాదన.

జాతీయం చేయటంలో నెల్లూరుకన్నా కర్నూలును తీసుకోవటం సహేతుకమూ - సక్రమమూ. ఎందువల్లనంటే 150 మైళ్ళ దూరంలో వున్న కర్నూలు 300 మైళ్ళ దూరంలోవున్న నెల్లూరుకన్నా హైదరాబాదుకు సమీపంలోవుంది. హైదరాబాదు ఆర్.టి.సి. ప్రధాన కేంద్రం. పైపెచ్చు మొదటినుండి తెలంగాణాలోని యావత్తు బస్సులు ప్రభుత్వ రంగంలో వున్నాయి. కర్నూలు సరిహద్దుజిల్లా కావటంవల్ల మొదట ఆ జిల్లాలో జాతీయం చేయటం సహజంలోగడ ఆలా నిర్ణయించకపోవటానికి కారణం తుంగభద్ర కృష్ణానదులకు వంతెనలు లేకపోవడమే. ఇప్పుడు రెంటికీ వంతెనలు తయారుకావటంతో హైదరాబాదుకన్నా మద్రాసుకు సమీపంలోవున్న నెల్లూరును జాతీయంచేసి కర్నూలుబస్సులను జాతీయం చేయకపోవటం నిర్హేతుకంగా వుంటుంది.

వాస్తవ దృష్టితోచూస్తే జాతీయం చేయటంలో నెల్లూరుకంటే ముందు కర్నూలును ఎన్నుకోవటం సమంజసం.

శ్రీ సంజీవరెడ్డికి కర్నూలు బస్సు యజమానులకు వ్యతిరేకంగా పక్షపాతంతోగూడిన ఆలోచనలేదని దీని అర్థంగాదు. వారిలో ఎక్కువమంది శ్రీ సంజీవయ్య గ్రూపుకు చెందిన వారనీ. ఆయన అభ్యర్థులనే బలపరచాలనేది వాస్తవం కాబట్టి కర్నూలు బస్సు రూట్లను జాతీయం చేయటంద్వారా తన ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఒక అవకాశం దొరికిందని భావించటం సంతసం. ఒక సక్రమ నిర్ణయంవెనుక ఒక ఉద్దేశ్యం వున్నదనే కారణంగా ఆ సక్రమ నిర్ణయాన్నే వ్యతిరేకించడం పొరపాటు అవుతుంది.

బస్సుయజమానులు బస్సులు జాతీయం చేసే నిర్ణయాన్ని సవాలు చేసినప్పుడు జాతీయకరణను ఆటంక పరిచేందుకు వారు సహజంగానే వారి కనుకూలించే వాదనలన్నీ ముందుకు తెస్తారు.

శ్రీ సంజీవరెడ్డి. యం. జి. బ్రదర్సు మధ్య వివాదంలో చెప్పిన విషయాలు సక్రమమే అయినప్పటికి జాతీయకరణను నీరుగార్చే తీర్పును కోర్టులిస్తే అది అభివృద్ధి నిరోధకమే కాగలదు. ఆ తీర్పునే సంజీవరెడ్డిని తొలగించేందుకు సమస్యగా మన పార్లమెంటుసభ్యులుచేస్తే బస్సుజాతీయకరణకే వ్యతిరేకులైనవారి ఆటల్లో పాచికలమవుతాం. యం. జి. బ్రదర్స్ సంతోషిస్తారనటంలో సందేహంలేదు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల ఒక రాజకీయ అవగాహనను మనం వదులుకోం.

అందువల్లనే శ్రీ సంజీవరెడ్డిని సమంజసంగాని సమస్యమీద ఎదుర్కొనే వైఖరి మన పార్లమెంటు సభ్యులు తీసుకున్నారని భావిస్తున్నాను.

రాజమండ్రి పేపరుమిల్లును ప్రభుత్వ రంగంనుండి తప్పించటానికి ఆయన తీసుకున్న నిర్ణయం అభివృద్ధి నిరోధకం: ఉక్కు ప్రైవేటు రంగానికి వదిలివేయాలని ఆయన ప్రకటనకూడా అలాంటిదే. ఈ నిర్ణయాలకూ ప్రకటనలకూ ఆయననెదుర్కోవటం అభివృద్ధి కరమే అవుతుంది. కాని కర్నూలుబస్సురూట్లు జాతీయం చేయడానికి తీసుకున్న నిర్ణయం అభ్యుదయకరమైనందున ఈ సమస్యపై ఆయనను ఎదుర్కోవటం అభివృద్ధి నిరోధకమవుతుంది.

కాబట్టి ప్రొఫెసర్ రంగా. అలాంటి యితరులూ ఆయనపై దాడిచేయటం సహజం. వారివిధానాలకు అది అనుగుణ్యమే, కాని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు ఈ సమస్యపై వారి ప్రక్కనిలబడటం మన విధానానికి అనుగుణ్యమైనదికాదు.

ఈ లేఖను సెక్రటేరియట్ ముందూ, పార్లమెంటరీ పార్టీముందూ వుంచవలసిందిగా కోరుతున్నాను.

ఈ వైఖరిని బహిరంగంగా బయటపడవలసిందిగా కోరుతున్నాను.

సెప్టెంబరు 26 1964 — సౌభ్రాతృత్వంతో యన్. రాజశేఖరరెడ్డి

విశాఖలో రు. 31 కోట్లతో వాటర్ హార్బర్ పథకం

మంత్రివర్గం సూచనప్రాయంగా ఆమోదించిందని

కేంద్ర రవాణా మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 1

రు. 31 కోట్లు ఖర్చు అంచనాతో రూపొందించ బడుతున్న వాటర్ హార్బర్ పథకం అమలు జరిపి నట్లయితే విశాఖరేవు దేశంలో అతిలోతైనరేవు కాగలదని కేంద్రరవాణా, నౌకాశాఖల మంత్రి డాక్టర్ వి.కె ఆర్.వి. రావు నిన్న సాయంత్రం ఇక్కడ చెప్పారు.

66 లక్షల టన్నులకు పెరిగింది. 1968-69 లో 85 లక్షల టన్నుల రవాణాను నిర్వహించగలదని ఆశిస్తున్నాము అని శ్రీ రావ్ తెలిపారు.

ఈ మూడు పంచవర్ష ప్రణాళికా కాలంలోనూ 15 కోట్ల రూపాయల పెట్టుబడి రేవు అభివృద్ధికి పెట్టబడిందని తెలిపారు.

నేడు ప్రారంభించబడిన రోడ్ రైలు బ్రిడ్జిలు రేవు వద్దనుభాగాన ఇప్పటికే నిర్మించబడిన, ఇకపై నిర్మించబడుతున్న పరిశ్రమల అభివృద్ధికి, రేవు తూర్పు పడమరల మధ్య ఆర్థిక పారిశ్రామిక సంబంధాలు మరింత అభివృద్ధి అయేందుకు ఉయోగిస్తాయి.

అంతేగాక నావికాశాఖ విస్తృతీకరణకు అవసరమైన సౌకర్యాలను కూడా కలుగచేస్తుంది. ప్రస్తుతం రేవు రవాణా 60 లక్షల టన్నులన్నది. ఇది 1973-74 నాటికి 1 కోటి 30 లక్షల టన్నులకు పెరిగేఅవకాశం వుంది. అని శ్రీ రావు తెలిపారు.

వాటర్ హార్బరు పథకం

ఈ రేవునుండి దిగుమతి అవుతున్న పోర్టు ఏరియాలో రు. 83.5 లక్షల వ్యయంతో నిర్మించిన రైలు రోడ్డు వంతెనను ఆయన ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ రావు తన ప్రసంగంలో విశాఖపట్నం రేవు చరిత్రను విపులీకరిస్తూ విశాఖలో పెద్దరేవును నిర్మించాల్సిన అవసరం ఉందని 1858 లోనే అనుకొనటం జరిగిందని చెప్పారు.

అయితే అసలు నిర్మాణం 1927 వరకు ప్రారంభం కాలేదన్నారు. అభివృద్ధిలో మొదటి దశ 1933లో పూర్తయిందని, 1933 అక్టోబరు 7 నుండి ఆ రేవులో రవాణా ప్రారంభమైందని చెప్పారు.

అప్పటి నుండి రేవు ఎప్పటికప్పుడు అభివృద్ధిచెందుతూ వచ్చిందన్నారు.

1934-35 లో ఏటా 3 లక్షల టన్నుల రవాణాను మాత్రమే నిర్వహిస్తున్న ఈరేవు 1964-65 లో 39 లక్షల టన్నుల మేర రవాణాను నిర్వహించింది. 1967-68 లో నాటిలో ముడిఇనుము ప్రధానమైనది. నాల్గవ ప్రణాళికాంతానికి ఈ ముడిఇనుము రవాణా తీరేవు నుండి ఏటా 1 కోటినుండి 1 కోటి 20 లక్షల టన్నుల వరకు పెరిగే అవకాశం వున్నది.

ప్రస్తుతంవున్న సౌకర్యాలతో విశాఖపట్టణం రేవు ఏటా 60 లక్షల టన్నుల ఇనుమును రవాణా చేయగల్గుతుంది అయితే రవాణానుఅంతకన్నా పెంచేందుకు అవకాశం లేదు. నౌకలు ప్రవేశించే మార్గంలోతు తదితరాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో అంతకన్నా రవాణాను పెంచేందుకు అవకాశాలు లేవు.

అవసరమైన రేవు సౌకర్యాలనుగాని చూస్తే కలిగితే బైలదిల్లా గనులనుండి ముడి ఇనుముకు ఎంతో మార్కెట్ ఉన్నది. ఈ ఆశయ సాధనకు బైలదిల్లా ముడి ఇనుముకు ప్రత్యేకంగా రెండవ రేవును నిర్మించే విషయం తీవ్రంగా అధ్యయనం గావించబడింది. ఈ విషయాన్ని పోర్టుట్రస్టుచే నియమించబడిన ఇంజనీర్లు, జపాన్ ప్రభుత్వం పంపిన జపాన్ రేవు సర్వేనిపుణులు జాగ్రత్తగాపరిశీలించారు.

వారు విశాఖపట్నం, విశాఖపట్నానికి దక్షిణంగా 7 మైళ్ళ దూరాన ఉన్న గంగవరం లలో వివిధ ప్రాంతాలను దర్శించి పరిశీలించినమీదట విశాఖపట్నంలోనే బహిరంగంకాని పైన మూతగల రక్షిత రేవును నిర్మించాలని ఏకగ్రీవంగా సిఫార్సు చేశారు.

రు. 31 కోట్ల ఖర్చు అంచనాతో నిర్మించాలని రూపొందించిన వాటర్ హార్బర్ పథకం వల్ల మొదట్లో లక్ష టన్నుల బరువు గల ముడి పదార్థాలను తేగల నౌకలు రేవులోకి ప్రవేశించటానికి వీలౌతుంది. అనంతరం

(మిగతా 4 వ పేజీలో)

నడికూడి-సికింద్రాబాద్‌లమధ్య రైలుమార్గం: ప్రాథమిక ఇంజనీరింగ్-ట్రాఫిక్ సర్వేలకు అనుమతి

న్యూఢిల్లీ, నవంబరు 30

నడికూడి-సికిందరాబాదుల మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ లైను నిర్మించడానికి, గుంటూరు-మాచెర్ల మీటరుగేజ్ సెక్షన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చడానికి సంబంధించి ప్రాథమిక యింజనీరింగ్, ట్రాఫిక్ సర్వేను రైల్వే మంత్రిత్వశాఖ మంజూరు చేసింది.

నడికూడి - సికిందరాబాద్ లైను 186 కిలోమీటర్లు. గుంటూరు - మాచెర్ల మీటర్ గేజ్ లైను 128 కిలోమీటర్లు వుంటుంది.

దక్షిణ మధ్య రైల్వే ఈ సర్వే జరుపుతుంది,

నాగార్జునసాగర్ రిజర్వాయర్ ఆయకట్టువద్ద భారీఎత్తున వ్యవసాయ అభివృద్ధి జరుగుతున్న దృష్ట్యా రవాణా అవసరాలు పెంచడానికి. నాగార్జునసాగర్ డామ్ సమీపంలోని ఏదో ఒక అనువైన ప్రదేశానికి మధ్య బ్రాడ్‌గేజ్ రైలుమార్గం నిర్మాణం అవసరంగా ఉన్నది కనుక విజయవాడకు దక్షిణాన గల ప్రాంతాలకు హైదరాబాదుకు మధ్య కొద్దిదూరం గల రైలుమార్గ నిర్మాణం అవసరం అయిన దృష్ట్యా యీ సర్వే జరుగుతున్నది.

శ్రీ సత్యారీపతిరాయ్ మృతి

కలకత్తా, నవంబరు 30

ప్రముఖ కాంగ్రెస్‌వాది, శ్రీ సత్యారీపతి రాయ్ నిన్న యిచ్చట మృతి చెందారు. శ్రీ రాయ్ వయస్సు 89 సంవత్సరాలు.

జాతీయ భాష హిందీయే

అయితే హిందీ రాష్ట్రాలు ఓర్పు వహించాలని శ్రీ షా

కాన్పూరు, డిసెంబరు 1

భారత్‌లో హిందీగాక ఇక ఏ ఇతర భాషా జాతీయభాషగా ఉండటానికి తగదనీ అయితే హిందీభాష మాట్లాడే రాష్ట్రాల ప్రజలు కొంచెం ఓర్పు వహించాలనీ కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా అన్నారు.

నిన్న జౌహారిదేవి స్త్రీల కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు. హిందీని జాతీయ భాషగా రాజ్యాంగం ఆమోదించింది. అయితే హిందియేతర రాష్ట్రాల ప్రజలు హిందీని నేర్చుకునేందుకు అవసరమైనంత కాలాన్ని అవకాశంగా ఇవ్వాలనినిర్ణయించబడిందని ఆయనఅన్నారు

దక్షిణ భారత్‌నుండి ఎవరేనా ప్రధానిగా ఎన్నుకోబడ్డట్టయితే అతడు హిందీని నేర్చుకోవాల్సి ఉంటుందని అయన అన్నారు. హిందీని ఇతరులపై రుద్దడానికి ప్రయత్నించవద్దనీ అలా చేస్తే అది హిందీకే హానికల్పిస్తుందని శ్రీ షా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పాక్ విద్యార్థుల కొన్ని డిమాండ్లకు అయూబ్ ఆమోదం

ప్రజలనుద్దేశించి రేడియో ప్రసంగం

కరాచీ, డిసెంబరు 1

నెల్లాళ్లుగా ఆందోళన జరుపుతున్న పాకిస్తాన్ విద్యార్థుల కొన్ని డిమాండులను నేడు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

అయితే అదే సమయంలో ప్రభుత్వ విధానాన్ని మార్చాలని చూస్తున్న రాజకీయ ప్రత్యర్థులను ఆయన విమర్శించారు.

ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలకు మొదటి సారిగా సమాధానం చెబుతూ అయూబ్ విద్యార్థుల డిమాండ్లను కొన్నింటిని అంగీకరించారు.

నెలకొకసారి దేశ ప్రజలకు రేడియో ద్వారా సందేశమిచ్చే ఎప్పటి అలవాటు ప్రకారం ఆయన ఈ ప్రసంగం చేశారు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొన్నవిద్యార్థులను దెబ్బతీసేందుకు ఉద్దేశించిందని చెప్పబడుతున్న వారి డిగ్రీలను హరించే దట్టాన్ని ప్రభుత్వం రద్దుచేస్తుందని అయూబ్‌చెప్పారు.

రెండవశ్రేణి డిగ్రీల పాస్ మార్కును తగ్గించాలన్న డిమాండ్‌నుకూడా ప్రభుత్వం అంగీకరించింది.

మార్పులేవైనా చేయదలిస్తే అవి రాజ్యాంగ విధానాలలో చేయాలనీ, 1970 లో రానున్న ఎన్నికలలో తమ తమ అభిప్రాయాలను చెప్పేందుకు ప్రతిపక్షాలకు పూర్తి స్వేచ్ఛ ఉన్నదనీ అయూబ్ అన్నారు.

మార్పు, విప్లవం రావాలని నినాదాలు చేస్తున్నవారంతా రాజకీయ ఆర్థిక విధానాలలో ఏమిచేయదలిచింది చెప్పాల్సివుంటుంది అని అయూబ్ అన్నారు.

రాజమండ్రి పేపరుమిల్లును ప్రభుత్వ రంగంనుండి తప్పించటానికి ఆయన తీసుకున్న నిర్ణయం అభివృద్ధి నిరోధకం: ఉక్కు ప్రైవేటు రంగానికి వదిలివేయాలని ఆయన ప్రకటనకూడా అలాంటిదే. ఈ నిర్ణయాలకూ ప్రకటనలకూ ఆయననెదుర్కోవటం అభివృద్ధి కరమే అవుతుంది. కాని కర్నూలుబస్సురూట్లు జాతీయం చేయడానికి తీసుకున్న నిర్ణయం అభ్యుదయకరమైనందున ఈ సమస్యపై ఆయనను ఎదుర్కోవటం అభివృద్ధి నిరోధకమవుతుంది.

కాబట్టి ప్రొఫెసర్ రంగా. అలాంటి యితరులూ ఆయనపై దాడిచేయటం సహజం. వారివిధానాలకు అది అనుగుణ్యమే, కాని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు ఈ సమస్యపై వారి ప్రక్కనిలబడటం మన విధానానికి అనుగుణ్యమైనదికాదు.

ఈ లేఖను సెక్రటేరియట్ ముందూ, పార్లమెంటరీ పార్టీముందూ వుంచవలసిందిగా కోరుతున్నాను.

ఈ వైఖరిని బహిరంగంగా బయటపడవలసిందిగా కోరుతున్నాను.

సెప్టెంబరు 26 1964 — సౌభ్రాతృత్వంతో యన్. రాజశేఖరరెడ్డి

సింహళంలో కొన్ని సర్వీసులలో సమ్మె నిషేధం

కొలంబో, నవంబరు 30

సింహళంలో గత రెండు రోజులుగా సమ్మెకు గురవుతూ సర్వీసులను అత్యవసర సర్వీసులుగా ప్రకటిస్తూ ఆ సర్వీసులలో సమ్మెచేయడం పట్టనిరుద్ధమని సింహళ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

అత్యవసర సర్వీసులలో పోర్టు కమిషన్, తంతి-తపాలా, రైల్వేలు, విద్యుత్ సర్వీసులను అత్యవసర సర్వీసులుగా జేర్చారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు సాగిస్తున్న సమ్మెను యితర సర్వీసులకు విస్తరింపనున్న దృష్ట్యా సింహళ మంత్రివర్గం పై నిర్ణయాన్ని తీసుకున్నది.

12 మంది అరెస్టు

గత రాత్రి 12 మంది ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగులను అరెస్టు చేసి, పోలీసులపై రాళ్లు విసిరారనే నేరాన్ని మోపి మేజిస్ట్రేటు వద్ద హాజరుపరచగా డిసెంబరు 5 వరకు రిమాండ్‌లో ఉంచవలసిందిగా ఉత్తర్వు లిచ్చారు.

సింహళ ప్రధాని భోపాల్ రాక

భోపాల్, డిసెంబరు 1

సింహళప్రధాని దడ్లీసేనా నాయకే నేడిక్కడకు రెండురోజుల పర్యటననిమిత్తంరాగా ఆయనకు పురప్రజలు మనస్వాగతం చెప్పారు. ఆయన విమానాశ్రయంలో ప్రత్యేక పైనికదళం వందన సమర్పణను స్వీకరించారు. ఆయన సాయంత్రం 3 గంటలకు సాంచీస్థూపందర్శనకుగాను సాంచీవెడతారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

(1వ పేజీ తరువాయి)

"హిందూ జాతీయత" అనే ముసుగులోగల ప్రమాదకరమైన హిందూ మతతత్వ సిద్ధాంత పతాకక్రింద జనసంఘం శక్తిని పుంజుకుంటూ ప్రత్యేకంగా సోషలిస్టు శక్తులకు, ముస్లిం తదితర మైనారిటీలకు వ్యతిరేకంగా దాడులు సాగిస్తూ, లౌకిక ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత, సాంఘిక న్యాయం, సోషలిజంకు ప్రమాదకారిగా తయారైంది, తమకు భద్రతలేదని ముస్లిం ప్రజలలోగల భావాన్ని మతశక్తులు వినియోగించుకొని వారిలో వేర్పాటు ధోరణులను వ్యాపింపజేస్తున్నాయి.

వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలలోగల అనైక్యత మూలంగా శాసన సభల్లో కాంగ్రెస్, దౌర్జన్య పూరిత మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలటువంటి జనసంఘ పక్షబలాన్ని సంపాదించుకొని మన జాతీయ సాంస్కృతిక జీవనంలోని అత్యంత అత్యుదయకరమైన విధానాలకు ప్రమాదకారిగా తయారు అయినాయి.

వర్కర్లు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు అంతా పోరాట బాటలను వ్యక్త పరుస్తున్నారు. ప్రజల ప్రజాస్వామిక హక్కులు, జీవన ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం, భూస్వాములు, గుత్త పెట్టుబడిదారులు సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా జరుగుతున్న ప్రజా పోరాటాల్లో బాగంగా మన రాష్ట్రంలో ఈ ప్రజా పోరాటాలు, జరుగుతున్నాయి.

కాంగ్రెస్ నిరంకుశ ధోరణి, దౌర్జన్య పూరిత మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల నుండి కల్గే ప్రమాదాలను ఎదుర్కొనేందుకు భారత కమ్యూనిస్టుపార్టీ, అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల ఐక్యతకు పిలుపు యిస్తున్నది. అటువంటి ఐక్యత తక్షణం అవసరం.

పై విధమైన ఐక్యతా సాధనకు కమ్యూనిస్టు ఉద్యమంలోని వివిధ వర్గాలకు చెందిన వారు కలిసి సమిష్టి అవగాహనకు రావాలి. అన్ని వామపక్ష, ప్రజాస్వామిక పార్టీలు, శక్తులు ఐక్య సంఘటనకు కృషి చేయడం అత్యంత అవసరం.

అన్ని వామపక్షాల, ప్రజాస్వామిక పార్టీల శక్తుల ఐక్య కార్యాచరణకు కనీస కార్యక్రమానికి ప్రజల స్వతంత్రం, ప్రజాస్వామిక హక్కులరక్షణ, గ్రామికుల వర్కర్ల

రాజమండ్రిలో ప్రదేశ్ 6వ ఇస్కస్ మహాసభలు ప్రారంభం

అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో

రాజమండ్రి, నవంబరు 30

రాష్ట్ర 6వ ఇస్కస్ మహాసభలు ఈ రోజు సాయంత్రం మున్సిపల్ కౌన్సిల్ హాలులో డాక్టర్ వి. వి. జి. తిలక్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి.

మహాసభ శ్రీ కొదాలి ఉమామహేశ్వరరావు పాడిన మహామైత్రి గేయంతో ప్రారంభమయింది.

సోవియట్ - భారతల మధ్య స్నేహం 50 సంవత్సరాల నాటికన్న అత్యున్నతంగా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

స్నేహాభివృద్ధికి నాడు మాత్రమైన కృషి చేయటం ద్వారా రష్యా ఊరకవుండలేదు. భారతదేశం సాంకేతిక పారిశ్రామిక విద్యారంగంలో, అభివృద్ధి చెందేందుకు, స్వయం సమృద్ధిని సాధించుటానికేందుకు సోవియట్ యూనియన్ నిరంతరం సహాయం, కృషి చేస్తున్నదని శ్రీ వీరభద్రరావు అన్నారు.

దేశ అభివృద్ధి కొరకు ప్రపంచంలో సుస్థిరశాంతిని నెలకొల్పేందుకు సోవియట్‌తో మన స్నేహ సంబంధాలను మరింత గట్టి పరచుకొనవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

రెండు దేశాల మధ్య స్నేహాభివృద్ధి కొరకు కృషి, నిరంతరం కృషి చేసిన జాతీయ నాయకులకు మహాసభను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ లలిత కళ అకాడమి కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్తా నివాళులు అర్పించారు. రెండు మహాదేశాల లోని ప్రజలు ఒకరినిగురించి ఒకరుచిరకాలంగా తెలుసుకుంటున్నారని గుప్తా అన్నారు. అక్టోబర్ మహాపిప్లవంకు ముందుగానే సోవియట్ నాయకులు అనుసరించిన రాజకీయ విధానాలు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఉత్సాహాన్ని నిచ్చాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందక పూర్వం నుండే రష్యాని గురించి భారతదేశంలో విశేష ప్రచారం గావించిన నెహ్రూ, బోస్‌లకు శ్రీ గుప్తా నివాళులు సమర్పించారు.

అమెరికా, సోవియట్ యూనియన్లు చేస్తున్న సహాయంలో గణనీయమైన తేడా వున్నది. భారతదేశం స్వయం సమృద్ధిని సాధించాలనే ఉద్దేశంతోనే సోవియట్ సహాయం చేస్తున్నదని శ్రీ గుప్తా అన్నారు. భారత సోవియట్ మైత్రి అభివృద్ధి చెందినట్లయితే ఆస్ట్రో-ఆసియా రాజ్యాల అభివృద్ధికి బాగ ఉపయోగపడగలదని శ్రీ గుప్తా అన్నారు. సోవియట్ రష్యా చేస్తున్న సహాయానికి కృతజ్ఞత తెలియచేస్తూ, ఆంధ్రలోని పెద్దదైన దిగువ సీలేరు ప్రాజెక్టుకు కూడ సోవియట్ సహాయం లభిస్తున్నదని శ్రీ గుప్తా అన్నారు.

సోవియట్ యూనియన్‌లోని మహాకావ్యాల రచనలు విశేషంగా ఆకర్షించాయి. సంస్కృతం, ఇతర భారతీయ భాషలలోని అమూల్య గ్రంథాలు సోవియట్ యూనియన్‌లోని భాషలలోకి తర్జుమా చేయబడ్డాయని అన్నారు.

ఇస్కస్ మహాసభ జయప్రదం కావాలని కాంక్షిస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని ఇందిరాగాంధి, కేంద్రమంత్రి శ్రీ కె. యల్. రావు, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, శ్రీ కె.పి. ఎస్. మీనన్ శ్రీమతి అరుణా అసఫాలీ, శ్రీ యు తు లు అర్జున అరోరా, నార్ల వెంకటేశ్వరరావు, జమున, ఇంకా ఇతర శ్రేయోభిలాషులు పంపిన సందేశాలను రాష్ట్ర ఇస్కస్ కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు చదివి వినిపించారు.

తరువాత సోవియట్ సాంస్కృతిక శాఖాధిపతి దానిలోవ్, సంస్కృతిక శాఖ వైస్ కౌన్సిల్ ఉస్మానియా యూనివర్శిటీలో పని చేస్తున్న రష్యా భాషా ప్రొఫెసర్ రోమోష్కిన్ మహాసభ విజయాన్ని ఆకాంక్షిస్తూ సందేశాలను ఇచ్చారు.

తరువాత రష్యా సాంస్కృతికశాఖ సహాయాధికారి శ్రీమతి శ్రీదేవి రస సందేశాన్ని ఉర్దూలో ఇచ్చారు.

కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు కార్యదర్శి నివేదికను ఇచ్చారు.

చిన్న రైతులకు కమ్యూర్షియల్ బ్యాంకుల సహాయం

శ్రీ ముర్రార్జీ సూచన

బొంబాయి, నవంబరు 30

గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణులను నెలకొల్పి దేశంలో సాగుతున్న వ్యవసాయ విప్లవాన్ని జయప్రదం మొనర్చేందుకు చిన్న చిన్న వ్యవసాయదారులకు రోజ్‌గారాలని భారత ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు కమ్యూర్షియల్ బ్యాంకులను కోరారు.

వ్యవసాయ రంగంలో యిప్పటికన్నా ఎక్కువగా బ్యాంకులు పెట్టుబడి పెట్టాలని ఆయన చెప్పారు.

వ్యవసాయ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆరంభోత్సవ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

బ్యాంకింగు కంపెనీండై రెక్టర్లిండై రెక్టరుగా నున్న కంపెనీలు అనుకూలంగా కమ్యూర్షియల్ రుణాలు యివ్వడాన్ని నిరోధిస్తున్న బ్యాంకింగు చట్టాల బిల్లులోని అంశాలను సవరించే విషయాన్ని తాను పరిశీలిస్తానని శ్రీ ముర్రార్జీ అన్నారు.

మద్రాసులో విద్యార్థుల ప్రదర్శన

పరీక్ష ఫీజు హెచ్చింపుకు

మద్రాసు, నవంబరు 30

పరీక్షఫీజును పెంచినందుకు నిరసనగా నేడు మద్రాసు కళాశాల విద్యార్థులు నాల్గవ రోజూహడ ప్రదర్శన జరిపారు.

దాదాపు 500 మంది విద్యార్థులు ప్రదర్శన జరుపుకుంటూ యూనివర్శిటీ చేరుకున్నారు. తరువాత విద్యార్థి ప్రతినిధివర్గం రిజిస్ట్రారుని కలుసుకుని మెమోరాండంను అందజేశారు.

కిరసనాయిలు దిగుమతుల తగ్గుదల

గౌహతి, నవంబరు 30

భారతదేశానికి కిరసనాయిలు దిగుమతులు యిటీవల తగ్గాయని 1965 లో 11.97 లక్షల టన్నులు కిరసనాయిలు దిగుమతి చేసుకోగా, ప్రస్తుత యేడాది నాటికి 4 లక్షల టన్నులకు తగ్గిందని నేడిక్కడ తెలియచేశారు శ్రీ బారువా తెలియ చేశారు.

ఉత్తరప్రదేశ్ టీచర్ల సత్యాగ్రహం

16 వ రోజు కొనసాగింపు

లక్నో నవంబరు 30

వేతనాల హెచ్చింపును డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం చేస్తున్న సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల ఆందోళన నేడు 16 వరోజున కొనసాగుతున్నది. డిసెంబరు 2 నుండి విరవధిక సమ్మెను ప్రారంభిస్తారు.

ఉపాధ్యాయుల నుద్దేశించి ఎన్. ఎస్. పి. నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్ ప్రసంగిస్తూ వారి ఉద్యమాన్ని కొనసాగించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

విద్యాసంస్థలలో సమ్మెలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించటాన్ని ఆయన ఖండించారు. ఈ చర్య అన్ని ప్రజాస్వామ్య సూత్రాలను ధిక్కరించిందన్నారు.

17 మంది భారతీయుల అపహరణ

పాక్ దుండగులచే

షిల్లాంగ్, నవంబర్ 30

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో పాక్ దుండగులు గత 11 మాసాలలో 17మంది భారతీయులను, 25 పశువులను ఎత్తుకొని పోయారు.

ఈ కాలంలో సాయుధులైన పాకిస్తాన్ దుండగులు మూడు సార్లు అస్సాంలోకి చొచ్చుకుని వచ్చారని సరిహద్దు రక్షణదళాల 3 వ వార్షికోత్సవం సందర్భంగా బ్రిగేడియర్ యు. యల్. బారువా నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. అస్సాం ప్రాంతంలో వారు అనేకసార్లు దొంగతనాలు చేశారని కూడ ఆ ప్రకటనలో తెలియచేయబడింది.

పాకిస్తాన్ నేరస్థులు కూడ 14 సార్లు అస్సాంలోకి చొచ్చుకుని వచ్చి 15 మంది పోలు దొంగతనాలు చేశారని ఆ ప్రకటనలో శ్రీ బారువా తెలియ చేశారు.

సామాలీ అధ్యక్షులు రోమ్ పయనం

బొంబాయి, నవంబరు 29

సోమాలి అధ్యక్షుడు అబ్దిరషిద్ ఆలీ షెర్మార్క్ తన వారంరోజుల భారత పర్యటన ముగించుకుని నేడు స్వదేశం బయలు దేరి వెళ్ళారు.

బొంబాయివిమానాశ్రయంలో షెర్మార్క్‌కు మహారాష్ట్ర గవర్నరు శ్రీ చెరియన్, ఇతర రాష్ట్ర మంత్రులు వీడ్కోలిచ్చారు.

కాశ్మీర్ పండ్ల ఎగుమతులు

శ్రీనగర్, నవంబరు 29

ఈ ఏడు కాశ్మీర్ నుండి 10 కోట్ల రూపాయల విలువైన 5 కోట్ల 60 లక్షల టన్నుల ఆపిల్ తదితర పళ్లు ఎగుమతి కాగలవని భావిస్తున్నారు.

సంక్షోభంలో పడ్డ ప్రణాళిక

ఢిల్లీ పత్రికాగోష్ఠిలో శ్రీ నంబూద్రిపాద్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 30

ప్రణాళికా క్రమం తీవ్రమైన సంక్షోభంలో పడిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.యం.యస్. నంబూద్రిపాద్ నేడిక్కడ చెప్పారు.

కేంద్రం, రాష్ట్రాలు వనరులను సమీకరించడంలోను, విదేశీ సహాయం విషయంలోను నిర్దిష్టమైన హామీలు లేవనీ, వీటికి తోడు ధరల స్థాయి కూడా అస్తవ్యస్తంగా వుందనీ ఆయన అన్నారు.

ప్రణాళిక ప్రధాన లక్ష్యాలకు భారత ప్రభుత్వం అనుసరించే విధానాలు అనుగుణంగా లేకపోవడం ప్రణాళిక సంక్షోభంలో పడ్డానికి ప్రధాన కారణమని కొంతకాలం క్రితం ఆయన చెప్పిన అంశాన్నే పునరుద్ఘాటించారు.

నిన్న యిక్కడి జరిగిన జాతీయ అభివృద్ధి మండలి స్థాయి సంఘ సమావేశానికి హాజరైన అనంతరం, నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పై అంశాలు వెల్లడించారు.

ప్రణాళికపై చర్చల నిమిత్తం సమావేశాలు నిర్ణయించిన కాలాన్ని బట్టి ప్రణాళికకు తుదిరూపం యివ్వడం పూర్తికాకుండానే చతుర్థప్రణాళిక మొదటి సంవత్సరం ప్రారంభం కావచ్చునని ఆయన భయం వ్యక్తం చేశారు. 1969-70 వార్షిక ప్రణాళికపై చర్చలకు ముఖ్యమంత్రుల సమావేశం డిసెంబరులోను తర్వాత జనవరిలోను ఏర్పాటు చెయ్యబడింది. ప్రణాళిక చర్చలకు తుది రూపం యిచ్చేందుకు తిరిగి ముఖ్యమంత్రులు ఢిల్లీ రావలసివుంది.

బహుశా వార్షిక ప్రణాళిక చతుర్థ ప్రణాళికలో చేర్చబడుతుంది.

వార్షిక ప్రణాళికలపైన చేయబడిన యీ ప్రకటనలు, అసలు ప్రణాళికలు అనేవేలేనని అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి.

వచ్చే సంవత్సరానికి కూడా ఒక వార్షికప్రణాళికను రూపొందించాలనీ, చతుర్థ ప్రణాళికను ఏడుసంవత్సరాల కాలానికి రూపొందించాలనీ నిన్న జరిగిన జాతీయ అభివృద్ధిమండలి స్థాయిసంఘ సమావేశంలో ఒక సూచన వచ్చిందని నంబూద్రిపాద్ చెప్పారు.

కేంద్ర పెట్టుబడి పైన రాష్ట్రాలు తమ అభిప్రాయం వ్యక్తం చెయ్యడానికి ఎన్ని వర్షాలో అవకాశమే యివ్వలేదని అన్నారు.

తాను ఎంత ఖర్చు పెట్టవలసిందీ కేంద్రమే నిర్ణయించిందనీ. అంతకుమించి రాష్ట్రాలకు అదనంగా యివ్వలేదనీ ఆయన అన్నారు. రాష్ట్రాలు అదనంగా వనరులను సేకరిస్తే, అవి ఎక్కువగా ఖర్చుపెట్టవచ్చునని వారు చెప్పడం జరిగింది. "ఇదేనా ప్రణాళిక అంటే" అని ఆయన ప్రశ్నించారు.

ప్రస్తుతం అనుసరించే అవాస్తవిక విధానాలకు స్వస్తిచెబితేకాని, ధరల స్థాయి నిలకడగా వుండదని అన్నారు.

కేంద్ర మంత్రిత్వశాఖలో పరిమితిని గణనీయంగా తగ్గించాలని అనేకమంది ముఖ్యమంత్రులు సూచించారు. దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం రాజకీయ నాయకత్వ సమావేశానికి హాజరుకాలేదు" అని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మొత్తం 178 భూమి తనఖా బ్యాంకులు

హైదరాబాదు, నవంబరు 29

రాష్ట్రంలో జిల్లావారిగా భూమి తనఖా బ్యాంకులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

శ్రీకాకుళం 11, విశాఖపట్నం, 7 తూర్పు గోదావరి 11, పశ్చిమగోదావరి 8, కృష్ణా 13, గుంటూరు 11, నెల్లూరు 9, చిత్తూరు 10, కడప 9, కర్నూలు 10, అనంతపూర్ 9, హైదరాబాదు 6, మహబూబ్‌నగర్ 11, మెదక్ 8, నల్గొండ 7, ఆదిలాబాద్ 9, ఖమ్మం 5, నిజామాబాద్ 7, వరంగల్ 6, కరీంనగర్ 7. మొత్తం 178.

సాదేరుచింతపల్లి ఎల్లావరం (నల్లమల్లా)నాగూర్, రామచంద్రవరం ఏజన్సీ తాలూకాలలో ఈ బ్యాంకులు లేవు.

ఈ విషయాన్ని రాష్ట్ర సహకారశాఖ మంత్రి నేడు శాసనసభలో ప్రశ్నమూలక సమాధానంలో తెలియ పరిచారు.

భారత్-బ్రిటన్‌ల మధ్య తొలి సారిగా సంప్రతింపులు

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత్, బ్రిటన్‌లకు చెందిన వివిధ అంశాలపై ఉభయ దేశాలమధ్య తొలిసారిగా సంప్రదింపులు మంగళవారం యిక్కడి ప్రారంభమౌతాయి.

బ్రిటిష్ ప్రతినిధివర్గానికి బ్రిటిష్ విదేశాంగ వాణిజ్యశాఖ వ్యవహారాల కార్యదర్శి మైకేల్ స్టువర్టు నాయకత్వం వహిస్తారు. భారతదేశ సందర్శనకు ఆయన సోమవారం యిక్కడకు వస్తారు. అయిన 8 రోజులపాటు యిక్కడ వుంటారు.

అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధుల భేటీ

విస్తృత ప్రాతిపదికపై చర్చలకు తేదీ నిర్ణయానికై

పారిస్, నవంబరు 30

వియత్నాం శాంతి సంప్రతింపులను విస్తృత ప్రాతిపదికపైన జరిపేందుకు ఒక తేదీని నిర్ణయించే నిమిత్తం అమెరికా, ఉత్తర వియత్నాం అధికారులు డిసెంబరు రెండవ వారంలో సమావేశం అవుతారు.

అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గాల డిప్యూటీ నాయకులు సైరస్ ఆర్. వాన్సు, కల్నల్ హోవాన్‌హోలు రేపు రాత్రి సమావేశం కానున్నట్లు భావించబడుతోంది.

ఉత్తర వియత్నాంతో తొలి సంబంధాలు ఏర్పరచుకోడానికి ముందుగా, సైగాన్ అధికారులు పారిస్ రానున్నట్లు, వారికోసం అమెరికా ప్రతినిధివర్గం ఎదురు చూస్తున్నట్లు యిక్కడ తెలియజేయబడింది.

భారీపరిశ్రమల జాబితాకుతుదిరూపం

విదేశీ మారకం కేటాయింపు దృష్ట్యా

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత ప్రభుత్వం భారీపరిశ్రమల జాబితాను తయారుచేసి అందులో మూడు నెలకొల్పవలసిన పరిశ్రమల జాబితాకు తుదిరూపం యిచ్చింది.

దేశ పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన పరిశ్రమలు భారీ పరిశ్రమల జాబితాలో చేర్చబడ్డాయి. విదేశీ మారకం విడుదల చేయడం, పెట్టుబడి సేకరణ వగైరా విషయాల్లో భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత యివ్వబడింది.

తుంగభద్రఎగువకాల్వ ఒప్పందం

అమలుపై శాసనసభలో సహకారమంత్రి వివరణ

హైదరాబాదు, నవంబరు 30

తుంగభద్ర ఎగువ కాల్వపై 1956 లో ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరిందని నేటి శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా సహకారమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి తెలిపారు.

ఎగువకాల్వ జలాలను మైసూరు, ఆంధ్రలు 35 : 65 నిష్పత్తిలో వంచుకోవాలని, కాల్వకు సంబంధించిన పనులకై అయ్యే వ్యయాన్ని క్యూసెక్కు మైలు ప్రాతిపదికకై ఉభయులు భరించాలని ఉభయ ప్రభుత్వాలు ఆ ఒప్పందంలో ఆమోదించాయని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం అమలుకు సంబంధించి, ఎగువకాల్వ ఉమ్మడి పనుల అమలును తుంగభద్ర బోర్డు చేపట్టాలని, కాల్వప్లానింగును, నమూనాసబోర్డు చీఫ్‌ఇంజినీరుతయారు చేయాలనికూడా ఆమోదించారు అలా చేసే టప్పుడుబోర్డు చీఫ్‌ఇంజినీర్ కన్వీనరుగావ్యవహరించాలని, ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లతో సంప్రదించి నమూనాలు రూపొందించాలనికూడా ఆ ఒప్పందంలో ఆమోదించారని మంత్రి తెలియజేశారు.

ఎస్టేట్ భూముల సవరణబిల్లు వాయిదా

శాసనసభలో

హైదరాబాదు, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ ఎస్టేట్ భూముల సవరణ బిల్లును వాయిదా వేయడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు అనుమతించింది.

ఈ అనధికార బిల్లును కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ కె. గోవిందరావు ప్రవేశపెట్టారు. బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం తరఫున విద్యామంత్రి కోరగా శ్రీ గోవిందరావు అంగీకరించలేదు. అయితే బిల్లును వాయిదా వేయడానికి ఆయన అంగీకరించారు.

ఎస్టేట్ రద్దుచట్టం సౌకర్యాన్ని రైత్వారీ గ్రామాలలోని శివార్లలోని కౌలుదార్లకు వర్తింపజేసేందుకు 'ఎస్టేటు' నిర్వచనం పరిధిని విస్తరించవలసి యిందని రైత్వారీ గ్రామంలో శివార్లను, ఖండ్రికలను బొర్రాలని ఈ సవరణబిల్లు కోరుతున్నది.

ఈ బిల్లు భావంలో ప్రభుత్వం ఏకీభవిస్తున్నదని - కౌలుదార్లకు సహాయకారిగా ఉండే సమగ్రమైన బిల్లును ప్రభుత్వం తయారు చేస్తున్నదని. అబిల్లు వచ్చే బడ్జెట్ సమావేశం కాలంలో సభ ఎదుటకు రానున్నదని. ఈ సవరణ బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ అన్నారు.

దీనిపై స్పష్టమైన హామీ కావాలని శ్రీ గోవిందరావు కోరగా, మంత్రి తన అశక్తతను వెల్లడించారు.

బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా శ్రీ గోవిందరావు ప్రసంగిస్తూ, ఎస్టేట్ల రద్దు లేదా ఈనాం రద్దు రద్దుచట్టం క్రిందకు రాని గ్రామాలు ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో కొన్ని ఉన్నాయని అన్నారు.

ఆ యా ప్రాంతాలలో కౌలుదార్లు, ఈనాందార్లు మధ్య అనేక వివాదాలున్నాయని, రిమోట్ వుమన్సు, సర్వే సెటిల్మెంటు కార్యకలాపాలు సంబంధించి కూడ అనేక వివాదాలున్నాయనీ, కౌలుదార్లకు భూమి తనదా రుణా - లభించే అవకాశాలు కూడ లేవని శ్రీ గోవిందరావు తెలిపారు.

ఈ ఇబ్బందులో శ్రీయుతులు కె. ముసుస్వామి (డి. యస్.), పూల సుబ్బయ్య (కమ్యూనిస్టు), ఆర్. మహానంద (డి. యస్) నరాంకుశం (డి. యస్), వావిలాల గోపాల కృష్ణయ్య (ఇండి), కె. రామనాథం (డి. యస్), ఎ. మాధవరావు (జనసంఘం) జి. శివయ్య (కమ్యూనిస్టు) పాల్గొన్నారు.

సుధాకర్ కుటుంబ నిధికి విరాళాలకై విజ్ఞప్తి

గుంటూరుబ్రాంచి ఆర్.టి.సి.ఎంప్లాయీస్ యూనియన్ చే

గుంటూరు, నవంబరు 30

రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో మొదటి తరగతికి చెందిన కార్యకర్తగా విరామంఎరుగక కార్మికుల మధ్య నిరంతరం పనిచేసి ఇటీవల బెర్లిన్‌లో మరణించిన కామ్రేడ్ సుధాకర్ కుటుంబానికి సహాయ పడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరు బ్రాంచి ఒక విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తిలో ఇంకా ఇలా వున్నది.

కార్మికవర్గం కోసం తన సర్వస్వం ధారబోసి అకాల మరణానికి గురియైన సుధాకర్, భార్య ఇద్దరు పిల్లలను విడిచి వెళ్ళారు వారి యోగక్షేమాల దృష్ట్యా ఆర్. టి. సి.లో పని చేస్తున్న కార్మికుల మీద, తదితర కార్మికవర్గం మీద వున్నది. సుధాకర్ కుటుంబాన్ని మనందరిలో ఒకటిగా భావించి ఆదుకోవటం ప్రతి ఒక్కరి కర్తవ్యం. అందుకు ప్రతి ఒక్కరు తమ శక్తికొలది విరాళం యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇప్పటికే మాకు అందిన సమాచారం ప్రకారం వివిధ కార్మికసంఘాలకు చెందిన వారు ఈ క్రింది విధంగా విరాళాలను అందచేశారు.

గుంటూరుబ్రాంచి 1, 2 ఆర్. టి. సి. డిపోలు రు. 2700/-, కంట్రోలరు, మేనేజరియల్‌స్టాఫ్ రు. 100/-, తెనాలి డిపో ఆర్. టి. సి. యూనియన్ రు. 1500/-, రేపల్లె డిపో రు. 300, చీరాల డిపో రు. 800, ఒంగోలు డిపో మెయింటనెన్సు విభాగం రు. 350, గుంటూరు బ్రాంచి బి. ఐ. టి. సి. లేబర్ యూనియన్ రు. 500, గుంటూరు ఆస్పత్రి ఉద్యోగులు యూనియన్ రు. 200, మునిసిపల్ వర్కర్సు యూనియన్ రు. 250, వర్కింగ్ కమిటీ రు. 100, ఐ యస్. టి. డి లేబర్ యూనియన్ రు. 100, నేషనల్ టొబాకో కంపెనీ లేబర్ యూనియన్ రు. 200, గుంటూరుపట్టణ కమ్యూనిస్టు సమితి రు. 1500, రైలుపేట కమ్యూనిస్టు పార్టీ శాఖ రు. 150, పాతగుంటూరు 19 వ వార్డుశాఖ రు. 200, నంబడిగుంట రు. 150, యువజనసంఘం రు. 500

స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ వివరాలు

హైదరాబాదు, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 1958 సెప్టెంబరు 5 వ తేదీన రు. 2 కోట్లు మూల ధనంతో ఏర్పాటు చేయబడిందని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

రు. 33 లక్షల 50 వేలు రాష్ట్ర ప్రభుత్వమూ, అంటే మొత్తాన్ని కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ దీనికి సహాయం చేసిందని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ 18,600 టన్నుల ధాన్యాన్ని నిల్వచేయగల స్తోమత కలిగివుంది. ఈ కార్పొరేషన్ లాభదాయకంగానే నడుస్తున్నదని మంత్రి చెప్పారు.

తణుకు తాలూకాలో పెనాల్టీల వసూల నిలుపుదల

హైదరాబాద్, నవంబరు 30

తణుకు తాలూకాలో అనిశ్చిత జలాధార భూముల రైతులనుండి రెండవ పంటకు పెనాల్టీ లెవీలను తేనెల27నుండివసూలు చేయవద్దని పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరుకు రాష్ట్ర రెవెన్యూబోర్డు ఉత్తర్వు చేసింది.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు శ్రీ పై. వి. కృష్ణారావు (ఎం.ఎల్.సి) తదితరులు రెవెన్యూ మంత్రిని కలుసుకొని సర్పించిన మీదట ఈఉత్తర్వు చేయబడింది.

తాటికూరు వ్యవసాయకార్మికుల విజయం

వేతనాల పెంపు పోరాటంలో

హైదరాబాదు, నవంబరు 29

తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా లాచీపురం గ్రామ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన వారం రోజులు పోరాడి వేతనాల పెంపు దలను సాధించారు.

సమ్మెకు ముందు రోజున 3 నుండి 4 మానికలు కొలుస్తున్నారు. రాజోలు తాలూకా తహశీల్‌దారు కలుగజేసుకొనటంతో గ్రామస్తులు పురుషులకు 5½ మానికలు, స్త్రీలకు 5 మానికలు కొలిచేందుకు అంగీకరించారు.

వ్యవసాయ కార్మికసంఘానికి కష్టజీవుల కానుక

రాజోలు తాలూకా రామరాజులంక గ్రామంలో 100 మంది వ్యవసాయ కార్మికులు ఒకరోజువరిసూర్యుడి మూటంగావచ్చిన ఆదాయాన్ని తాలూకావ్యవసాయ కార్మికసంఘానికి కానుకగా సమర్పించారు.

ఈ విషయాన్ని శ్రీ భూపతి వెంకటి నర్సయ్య తెలియపరిచారు.

భారత్-సోవియట్ సహకార విస్తృతి

ఇరుదేశాల వాణిజ్య సంబంధాలపై దినేష్‌సింగ్, స్కాచ్‌కోవ్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత - సోవియట్ పారిశ్రామిక సహకార పథకాలకు సంబంధించిన వాణిజ్య అంశాలను గురించి భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్, విదేశీ ఆర్థిక సంబంధాలకు సంబంధించిన సోవియట్ ప్రభుత్వకమిటీ అధ్యక్షులు యస్. స్కాచ్‌కోవ్ మధ్య నిన్నక్కడ చర్చలు జరిగాయి.

ఈచర్చలు గంటకు పైగా జరిగాయి.

భారత్ - సోవియట్ సహకారానికి గల అవకాశాలతో సహా ఉభయ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలను విస్తరించి జేయటం- భారతదేశంలో సోవియట్ సహాయంతోనిర్మించిన ప్రాజెక్టుల పనిని మెరుగు పరచడంపై సాగించారు

ఉభయదేశాలమధ్య పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో సన్నిహిత సహకారం ఉండాల్సిన ఆవశ్యకత ఉన్నదని శ్రీ సింగ్ వ్యక్తంచేసిన అభిప్రాయంతో స్కాచ్‌కోవ్ ఏకీభవించారు.

సోవియట్ ప్రతినిధివర్గంతోపాటు చర్చలలో భారత్‌లోని సోవియట్ రాయబారి యస్. ఎం. పెగోవ్ కూడ పాల్గొన్నారు. శ్రీ దినేష్‌సింగ్‌కు సహాయంగా వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్, సంయుక్త కార్యదర్శి శ్రీ సి. సి. అలెగ్జాండర్ ఈ చర్చలలో పాల్గొన్నారు.

జంట నగరాలలో భీమా ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాదు, నవంబరు 30

జంటనగరాలలోని జీవితభీమా ఉద్యోగులు తమ తమ కార్యాలయాలఎదుట ప్రదర్శనలు జరిపారు.

ప్రదర్శకులనుద్దేశించి ప్రదేశ్ ఎన్.జి.ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ ప్రసంగించారు.

ఉద్యోగులడిమాండ్లను పాక్షికంగా కార్మిక న్యాయస్థానానికి విడిచిపెడ్డడం మోసపూరితమని శ్రీ గౌడ్ విమర్శించారు.

జీవితభీమా ఉద్యోగుల డిమాండ్లను తాము బలపరుస్తామని శ్రీ శ్రీరాములు హామీ యిచ్చారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో వి బేధాలు దాల శక్తివంతంగా ఉన్నాయని ఆయన అన్నారు.

ఆదోమేషన్‌కు వ్యతిరేకంగానూ, ట్రేడ్ యూనియన్ హక్కుల రక్షణకు పోరాటాన్ని కొనసాగించాల్సిన అవశ్యకత ఉన్నదని వారుభయులు నొక్కి చెప్పారు.

నేత్రకో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు రు. 36 లక్షల నష్టం

శాసనసభలో ప్రస్తావన

హైదరాబాదు, నవంబరు 30

నేత్రకో-ఆపరేటివ్ స్పిన్నింగు మిల్లులో రీహెచ్‌బిలిటేషన్ పథకం పరిహారంలాంటి తదితర చెల్లింపుల విషయమై మిల్లు చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేటి శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు సావధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

ఈ మిల్లు భవిష్యత్తును సంబంధించి వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా తెలిపారు.

నేత్రకో - ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు 1961 జూన్ 20 వ తేదీన 12,084 కండెలతో పనిని ప్రారంభించింది. ప్రభుత్వ వాటాతో సహా ఈ మిల్లులో వాటాల పెట్టుబడి 12 లక్షలు 30 వేలు హైదరాబాదు హాండ్‌లూం వీవర్సు కో - ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌లో రు. 4 లక్షల 50 వేలు, ప్రైమరీ కో-ఆపరేటివ్ సొసైటీలో రు. 3,370.23.97 లు, మొత్తం కలిపి రు. 20,17,023 97-లు అని శ్రీ గురుమూర్తి తెలిపారు.

ఈ మిల్లులకు వడ్డీతో సహా మొత్తం అప్పులు రు. 98,95 219.77 లు అని మంత్రి అన్నారు.

1961 నుంచి 1968 వరకు ఈ మిల్లులో పేరుకుపోయిన మొత్తం నష్టం రు. 36 లక్షలని శ్రీ గురుమూర్తి అన్నారు.

గత ఆగస్టు 14వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు మిల్లులో లే-ఆఫ్ ప్రకటించారు. డిసెంబరు 1వ తేదీ నుంచిమిల్లును మూసివేయడానికి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. మిల్లును అమ్మడంగాని, లేదా కౌలుకివ్వడంగాని లాంటి అవసరమైన తగిన చర్య తీసుకొనడానికి గాను బోర్డుకు స

రేడియో

మంగళవారం డిసెంబరు 3
శక 1890 అగ్రహాయన 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: శ్రీ సత్యనారాయణస్వామి కీర్తనలు - బెంగాలీ ప్రాంతపు భక్తిగేయాలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొంగల్ పనులు; 7.00 తె. వా; 7.15 ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు; 7.45 సంగీతశిక్షణ (జూనియర్లకు): 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి - శ్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 పనిడి వంటలు; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 పురాణ కాలక్షేపం (భాగవతమునుండి); 6.30 కల్పలత; 7.00 తె. వా; 7.15 వంట సీమలు; 7.45 రేడియో వార్తావాహిని; 8.00 లలిత సంగీతం; 8.15 ఆదర్శమూర్తి; 8.25 విరామ సంగీతం. 8.30 ఢిల్లీనుండి రిలే; 8.40 ప్రాదేశిక సుగం సంగీత్; 8.50 ఈ రోజు పార్లమెంటు; 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 హై. వలె; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)
62.50 మీ (4800 కిలోసై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా; 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 విజయవాడ వలె; 7.45 సంకీర్తనం: 7.55 సూక్తిముక్తావళి; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 జి. హనుమచ్ఛాస్త్రి-వయోలిన్; 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వనితావాణి; 1.30 అం.వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైద్రాబాద్ - కడపలు మాత్రమే); 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె.వా; 7.15 డా॥ రాజేంద్రప్రసాద్; 84-వ జన్మదినోత్సవము: 7.30 చిత్రసీమ; 7.45 వార్తావాహిని; 8.00 మీరుకోరిన పాటలు: 8.30 జె. హనుమచ్ఛాస్త్రి: వయోలిన్; 8.50 ఈరోజుపార్లమెంట్: 9.00 అం. వా: 9.15 ఢి. నుండి రిలే; 9.30 భక్తకుచేల - హరికథ; 10.30 అం. వా; 10.35 హిం. వా; 10.40 వాతావరణ సూచన. జనగణమన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సా॥5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైద్రాబాద్ (బి)

283 మీ. (1060 కిలోసై.)

మధ్యాహ్నం: 2.00 కార్యక్రమ వివరణ. శాస్త్రీయ సంగీత్; 2.10 ఉ. వా: 2.20 మొహమద్ జైనుల్ హస్సన్: సితార్; 2.30 స్త్రీల కార్యక్రమము హిందీ: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 మరాఠీ కార్యక్రమం; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 మొహమద్ జైనుల్ హస్సన్; 9.00 చిత్రమాలిక: 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 మొహమద్ జైనుల్‌హస్సన్: సితార్; 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసై.)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి; 7.30 కాంచీపురం ఆ. బి. సారంగపాణి చెట్టియార్: భక్తిగీతాలు; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై.)
[సా॥ 5.30 నుండి 6.05 వరకు 60.98 మీటర్లపై గూడా]

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయలెయిదిగళ్; 6.30 గాంధి తత్వము; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి; 7.30 చిత్రనాదం; 8.00 హేమావైద్యలింగం; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 విరామ సంగీతం; 8.50 ఈ రోజు పార్లమెంట్; 9.00 అం. వా; 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.30 అం. వా; 10.35 వాతావరణ సూచన. జనగణమన - ప్రసార సమాప్తి.

కమ్యూనిస్టు శాసన సభ్యుల నిరవధిక నిరాహార దీక్ష

పుంజారు లాఠీఛార్జీపై కేరళ ప్రభుత్వం దర్యాప్తు జరపకపోతే

కొట్టాయం, నవంబరు 30

పుంజారులో పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీపై దర్యాప్తు జరిపేందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2 వ తేదీలోపల అంగీకరించనట్లయితే కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభిస్తారు.

తిరువనంతపురంలో నిన్న జరిగిన కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది. ప్రభుత్వం కనుక కమ్యూనిస్టుపార్టీ డిమాండ్‌ను అంగీకరించనట్ల యితే డిసెంబర్ 3వ తేదీనుండి శాసన సభ్యులు శ్రీ టి.ఎ. మజీద్, శ్రీ కె. జి. యన్ నంబూద్రిపాద్‌తో నిరహారదీక్షను ప్రారంభిస్తారు. ఈ విషయాన్ని రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ యన్. కుమారన్ తెలియ చేశారు.

ఐక్య సంఘటన సమన్వయ కమిటీ సిఫార్సు ప్రకారం దర్యాప్తుకు ప్రభుత్వం అంగీకరించ నందుకు నిరసనగా నిన్న జరిగిన శాసనసభ సమావేశానికి కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు హాజరు కాలేదు.

పుంజార్ రేంజ్‌లోని 170 మంది గీత కార్మికులు వేతనాలను సవరించాలని బోనస్ ఇవ్వాలని కోరుతూ అక్టోబరు నుండి సమ్మె జరుపుతున్నారు. ఈ విషయమై కేరళ రాష్ట్ర గీత కార్మికుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నవంబర్ 22 వ తేదీనుండి నిరాహారదీక్ష జరుపుతున్నారు.

దేశాభివృద్ధికి జాతీయ విద్యా విధానం అవసరం

కేంద్ర మంత్రి స్పష్టీకరణ

కొట్టాయం, నవంబరు 30

జాతీయ సమగ్రతను ముందుకు తీసుకు పోయేందుకు ఒక జాతీయ విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం కలదని కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నెఱిక్కడ ఉద్ఘాటించారు.

జాతీయ విద్య, విద్యతోబాటు విధానం పిల్లలలో మాతృదేశం పట్ల గౌరవాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. అటువంటి విద్యా విధానం, దేశానికి యెదురయ్యే సవాళ్ళను యువకులు ఎదుర్కొనేటట్లు చేస్తుందని అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడంలో మనం ఎంతవరకు కృతకృత్యులమైతే, ఆ స్థాయిలో దేశాభివృద్ధి ప్రధానంగా ఆధారపడి వుంటుందని అన్నారు.

స్థానిక బేసిలియన్ కళాశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ పై విషయం తెలియజేశారు.

ఉత్తర ప్రదేశ్ మధ్యంతర ఎన్నికల తేదీలలో మార్పు

న్యూఢిల్లీ, నవంబరు 29

ఉత్తర ప్రదేశ్ మధ్యంతర ఎన్నికలను 3 రోజులలో పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.

ఫిబ్రవరి 3, 5, 7, 9 తేదీలలో ఎన్నికలు జరపాలని గతంలో నిర్ణయించారు. కాని ఇప్పుడు ఫిబ్రవరి 5, 7, 9 తేదీలలోనే జరపనిర్ణయించారు.

ఫిబ్రవరి 3వ తేదీనమాఘ పూర్ణిమ గనుక అరోజున ఓటర్లు ఎన్నికలలో పాల్గొనడం కష్టతరమవుతుందని వివిధ రాజకీయ పార్టీలు కోరినందున పై మార్పు చేశారు.

పౌటర్‌హార్బర్ పథకం

(వ పేజీ తరువాయి)

1½ లక్షల టన్నుల ముడిసరుకు తేగల నౌకలు కూడా వచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది.

దేశంలో ఇదే అది లోతైన రేవు అవుతుంది అని శ్రీ రావు చెప్పారు.

ప్రాజెక్టు కేంద్ర మంత్రివర్గ ఆమోదం

ఈ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి వర్గం మోదన ప్రాయంగా ఆమోదించిందని శ్రీ రావు చెప్పారు.

విశాఖపట్టణంలో సముద్రం చొచ్చుకురావటాన్ని గురించి దాన్ని విరోధించేందుకు రేవు చేసిన కృషిని ఆయన వివరించారు నేటి సరఫరా సమస్యను ప్రస్తావిస్తూ హార్బరుకు పట్టణంలోని ఇతర పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా జరిగేటట్లు చూడబోయేదిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నౌకా నిర్మాణ కేంద్రం అభివృద్ధి పథకాలు

నౌకా నిర్మాణ కేంద్రం అభివృద్ధి పథకాలను గూర్చి శ్రీ రావు వివరిస్తూ గత సంవత్సరం డ్రైడాక్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరుచేసినదని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సు. 4.08 కోట్లు ఖర్చు అవుతుంది.

ఈ డాక్ 1970 మార్చి నాటికి పని ప్రారంభించగలదని అశిస్తున్నారు.

కార్మికుల సమస్యలు

నౌకా నిర్మాణ కేంద్రంలో పని చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లు వాలకాలంగా అపరిష్కృతంగా ఉండిపోయినందుకు అయన విచారాన్ని వ్యక్తంచేశారు.

ప్రాథమిక వేతనాల పునర్వ్యవస్థీకరణ విషయమై జరుగుతున్న వ్యాయం పట్ల కార్మికులు నిరసన వ్యక్తంచేస్తున్నారని తనకు తెలుసునన్నారు.

వేతన సంఘం నిర్ణయించేసి చాలకాలమైనప్పటికీ వాటినింకా అంతిమ నిర్ణయం చేయనందుకు అయన తన విచారాన్ని వ్యక్తపరచారు.

అవసరమైతే ఆ సమస్యను ప్రత్యక్ష సంప్రదింపులతోనూ కొన్ని విధానాలద్వారా పరిష్కరించుకోవచ్చు నన్నారు.

పారిశ్రామిక శాంతి అత్యావసరమనీ అభివృద్ధికి నౌకా నిర్మాణ కేంద్రంలోని కార్మికులు సహకారం అవసరమనీ అయన అన్నారు.

అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ 1970 లో రెండవ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభం గలదన్నారు.

బీచ్‌రోడ్ సందర్శన

ఈ ఉత్సవానికి ముందు శ్రీయుతులు వి. కె. ఆర్. వి రావు బ్రహ్మానందరెడ్డి, కె. ఎల్ రావులు సముద్రం చొచ్చుకు పోవటం మూలంగా కోత పెట్టబడిన బీచ్‌రోడ్‌ను దర్శించారు. రేవులోని పారిశ్రామిక ప్రాంతాన్ని కూడా దర్శించారు.

సముద్రం చొచ్చుకపోయే ప్రమాదం నుండి రక్షించే పథకాలకు పోర్టు నిధుల నుండి ఖర్చు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ వి, కె. ఆర్. వి. రావును కోరారు. ఈ ప్రతిపాదన ప్రకారం పోర్టు ఖర్చుపెట్టే ధనం విషయమై కేంద్ర న్యాయ శాఖ అభ్యంతరం తెలిపితే ఆ ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోర్టుకు చెల్లించాల్సి ఉంటుంది.

ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రికి ఆర్. వి. రావుల మధ్య అంగీకారం కుదిరింది.

ఈ విషయాన్ని సభలో కేంద్ర నౌకా నుంత్రి తెలియపరిచారు.

నౌకా నిర్మాణం విస్తరణకు రు 10 కోట్లు

నాల్గవ ప్రణాళికలో విశాఖపట్టణ నౌకా నిర్మాణ కేంద్రాన్ని విస్తరించేందుకు 10 కోట్ల రూపాయలు వ్యయపరచ బడుతుందని శ్రీ రావు తెలిపారు.

ఈ విస్తృతీకరణ మూలంగా ప్రతి ఏడు రెండు పెద్ద నౌకలను, 5 మామూలు నౌకలను నిర్మించవచ్చునని అయన అన్నారు.

శ్రీ బుల్లెయ్యకు వీడ్కోలు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చే

హైద్రాబాద్, నవంబరు 30

విద్యాశాఖ డైరెక్టరు తననుకూడ ఒక ఉపాధ్యాయునిగా భావించుకొని ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలను అవగతం చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ నూతన ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. బుల్లెయ్య నొక్కి వక్కాణించారు.

ఇటీవల రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం శ్రీ బుల్లెయ్యకు యిచ్చిన వీడ్కోలు ఉత్సవంలో ప్రసంగిస్తూ అయన పై విధంగా చెప్పారు. ఈ నెల 28 న మహబూబియా ప్రభుత్వ దారికొన్నత పాఠశాలలో ఈ ఉత్సవం జరిగింది.

ఈ సందర్భంగా కొత్త డైరెక్టరు శ్రీ ప్రతాపరెడ్డికి ఘనస్వాగతం చెప్పారు.

విద్యాశాఖ డైరెక్టరు రోజు తనింతకాలాన్ని తమ కష్టాన్ని చెప్పుకొనటానికి వచ్చిన ఉపాధ్యాయులకు జేజాయించాలని ఆ విధంగానే పూర్తి నిష్పక్షపాతంగాధర్మాన్ని నిర్వర్తింపవచ్చునని శ్రీ బుల్లెయ్య అన్నారు.

తన కొత్తపదవినిగూర్చి ప్రస్తావిస్తూఅక్కడ క్లిష్టసమస్యలను ఎదుర్కొనాల్సి ఉందని తనకు తెలుసునన్నారు.

తానొకనాడు విద్యార్థిగా ఉన్న విశ్వవిద్యాలయానికే తిరిగి తాను ఉపాధ్యక్షుడుగా వెడుతున్నందుకు ఆనందంగా ఉన్నదన్నారు.

ఇంకా రాష్ట్రంలోనే ఉంటున్నందున సర్వసాధారణ విద్యాసమస్యలన్నిటి లోను తాను సంబంధం కలిగి ఉంటానని ఆయన హామీయిచ్చారు.

శ్రీ ప్రతాపరెడ్డి తన ప్రసంగంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరకుతనపూర్తి సహాయసానుభూతులుంటాయనిహామీఇచ్చారు. అయితే ఉపాధ్యాయులందరూ తమ ధర్మాన్ని పాటించాల్సిందని విద్యాప్రమాణాలను, క్రమశిక్షణను నిలబెట్టేందుకు కృషిచేయాల్సిందవిజ్ఞప్తిచేశారు.

మూత్రపిండ వ్యాధి నివారణకు 'బీర్' సహాయకారి

బొంబాయి, నవంబరు 30

మూత్రపిండ వ్యాధి నివారణకు బీర్ లేదా కొబ్బరినీరుగాని త్రాగితే ఉపయోగిస్తుందని కొందరు మూత్ర పిండ స్పెషలిస్టులు సలహా యిచ్చారు.

బొంబాయిలోని నాల్గురోటరీ క్లబ్బులఆధ్వర్యాన ఏర్పాటైన ఒక సమావేశంలో మూత్ర పిండాల వ్యాధులపై వర్షిస్తూ పై సూచన యిచ్చారు.

నేడిక్కడ జరిగిన బొంబాయి వైద్యసంఘ ప్రారంభోత్సవానికి అనేకమంది ప్రముఖ మూత్ర పిండం స్పెషలిస్టులు హాజరయ్యారు.

వర్షలలో పాల్గొనిన స్పెషలిస్టులలో డా. ఎస్. ఎం. పార్సన్ (ఇంగ్లండ్) డా. ఎస్. ఎన్. వఫా(భారత్), డా. జె.జె. దాదే (బొంబాయి)లు వున్నారు.

విద్యార్థి అశాంతి నివారణా చర్యలు

శాస్త్రీయ - పారిశ్రామిక పరిశోధనా సమితి డైరెక్టర్ జనరల్ ప్రసంగం

ఆగ్రా, నవంబరు 30

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యార్థి అశాంతి పట్ల దృష్టిని కేంద్రీకరించాలని, యువజనులు తమ భవిష్యత్తునుతీర్చి దిద్దుకోవడంలో సంతృప్తికరమైన పాత్ర నిర్వహించేందుకు వారికి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలను, సామాజిక శాస్త్రవేత్తలను, పరిపాలనా నిర్వహకులను శాస్త్రీయ. పారిశ్రామిక పరిశోధనా సమితి డైరెక్టరు జనరల్ డా॥ ఆత్మారాం కోరారు.

నేడిక్కడి ఆగ్రా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ పైవిధంగా తెలిపారు.

యువతరంలో అశాంతి ఒక్క భారత దేశంలో నేగాక, ప్రపంచంలోనే ఒక లక్షణంగా తయారైంది. ఈ సమస్యపట్లదృష్టి కేంద్రీకరించాలి. సమాజంలో తమ పాత్రను నిర్వహించడానికి ఉన్నపరిధి, అవకాశాల కొరకు యువతరం చూస్తుందనేది స్పష్టమని అయన అన్నారు.

దేశఆర్థిక, సామాజిక అభివృద్ధిలో యువజనులనుభాగస్వాములుగాతయారుచేయడానికి, తరాలమధ్యనున్న అఘాతాన్ని పూడ్చడానికి ప్రయత్నించాలని అయన అన్నారు.

భవిష్యత్తు నాయకులకు నేటి నాయకులకు భిన్నత్వముంటుంది. ఈ తేడాను పూడ్చడానికి మనం మనలోచనను సారించడం అవసరం. ఇదిఅంత సులువయిన కర్తవ్యమని తాను తలంచడం లేదు, అయితే ఈ మార్గంలో మనకృషిని ప్రారంభించాలి అని డా. ఆత్మారాం అన్నారు.

సమాజం అత్యంత శాస్త్రీయంగానూ, సాంకేతికంగానూ, మారుతున్నది. ప్రస్తుత సమాజంలో సమర్థవంతమైన పాత్ర నిర్వహించడానికి గాను శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది. నేటి సమాజంలో ఉత్పత్తి భాగస్వాములుగా ఉండేటట్లు సాంకేతిక సామర్థ్యం మాత్రమే కలిగిస్తుందని అవగాహన చేసుకోవాలని అయన అన్నారు.

ఆధునిక పారిశ్రామిక విధానం సారాంశం ప్రత్యేక నైపుణ్యం గల నిపుణులు. అధునిక,సాంకేతిక ఆధార పరిశ్రమను నెలకొల్పడానికి వివిధ రకాలైన నిపుణులు అవసరం. పెద్ద సంఖ్యలో పట్టభద్రులైన ఇంజనీర్లు తయారవుతున్నప్పటికీ, పెద్ద యెత్తున పారిశ్రామికీకరణలో తత్ఫలితం కనిపించుటలేదు. సాంకేతిక నిపుణుల, అనుభవం, సామర్థ్యం కలిగిన నిబ్బందికొరతను ఎదుర్కొంటున్న ఈ దశలోనే ఇంజనీర్లలో నిరుద్యోగం ఒక ప్రమాద లక్షణంగా నున్నదని అయన తెలిపాడు.

అందుచేత విద్యావిధానంలోకూడా మార్పు రావాలని అన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తిరోదనకు వీలుగా నిర్ణీత ప్రాతిపదికపై పరిశ్రమలతో కొన్ని విశ్వవిద్యాలయాలు సహకారం నెరపాలని అయన చెప్పారు.

భారత-కెనడాల మధ్య వాణిజ్యం

హైకమిషనర్ వివరణ

కలకత్తా, నవంబరు 30

భారత్-కెనడాలమధ్య వాణిజ్యాభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించడానికి వచ్చే ఏడాదిలో కెనడా బృందం ఒకటి భారత దేశంలో పర్యటించనున్నదని కెనడాలోని భారత హైకమిషనర్ శ్రీ జె.యన్. చౌధురీ నిన్నిక్కడ అన్నారు.

భారత దేశంలో ఉత్పత్తిలన చేసేవి ఉత్పత్తులను, కళ్ళచికిత్స సాధనాలను, గడియారాలను కెనడా దిగుమతి చేసుకుంటున్నదని అయన చెప్పారు.

ఇరిగేషన్ బావుల విద్యుద్దీకరణకు రు. 3.6 కోట్లరుణం

వ్యవసాయ పెట్టుబడి కార్పొరేషన్ చే

బొంబాయి, నవంబరు 29

ఆంధ్రప్రదేశ్, హర్యానా, మైసూరు రాష్ట్రాలలో 12 వేల ఇరిగేషన్ బావులకు విద్యుత్ సరఫరా చేసేనిమిత్తం యిప్పటికి రు. 3.6 కోట్ల రుణాన్ని వ్యవసాయ పెట్టుబడి కార్పొరేషన్ మంజూరు చేసినదని కార్పొరేషన్ ప్రతినిధి నేడిక్కడ యు. ఎన్. ఐ. వార్తాసంస్థకు తెలిపారు.

తమ పథకాలు లాభదాయకంగా ఉండే నిమిత్తం ఈ రుణాలను విద్యుత్‌బోర్డులకు యిస్తామని అయన తెలిపారు.

ఆర్థికసహాయం అవసరమైన అతిశక్తి వంతమైన కొన్నిపథకాలనుకూడా కార్పొరేషన్ పరిశీలిస్తున్నది. కేరళలోని నాలుగు జిల్లాలలో దాదాపు రు. 3 లక్షల వ్యయంతో వంట పొలాలకు కట్టలు వేయడం, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో యాంత్రిక కంపోస్టు పథకం కూడ కార్పొరేషన్ పరిశీలిస్తున్న పథకాలలో ఉన్నాయి.

యాంత్రికకంపోస్టు విధానానికి సంబంధించి ఢిల్లీ, బొంబాయినగరాలను ప్రయోగాత్మకంగా తీసుకోవాలని కార్పొరేషన్ ప్రతిపాదించిందని అ ప్రతినిధి అన్నారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలో గొట్టపు బావుల త్రవ్వకం, ఎరువులనిల్వలను గిడ్డంగుల నిర్మాణం, కొన్ని ప్రాంతాలలో వ్యవసాయ సర్వేను శాఖలను ప్రారంభించడంలాంటి పథకాలను ప్రస్తుతం చేపట్టే క్రమంలో కార్పొరేషన్ ఉన్నదని, ఈ పథకాలకు రు 60 కోట్లు వ్యయమవుతుందని అయన అన్నారు.

మద్రాసుకు ఉపముఖ్యమంత్రి?

మద్రాసు, నవంబరు 30

మద్రాసు డి. యం. కె. మంత్రివర్గంలో త్వరలోనే ఉపముఖ్యమంత్రి పదవి సృష్టి కావచ్చునని, ఆ పదవిని ప్రస్తుతం పర్చు మంత్రిగానున్న శ్రీ కరుణానిధికి అప్పగించవచ్చునని యిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఉపముఖ్యమంత్రి అవసరం కావచ్చునని భావిస్తున్నారు.

శ్రీ అన్నాదురైకు యింకా పూర్తి స్వస్థత చేకూరలేదు, అధిక శ్రమతో కూడుకున్న పనులు చేబట్టవద్దని డాక్టరు ఆయనకు సలహాయిచ్చారు. అందువలన కొత్తగా వచ్చే ఉపముఖ్యమంత్రికి కొన్ని బాధ్యతలు అప్పగించవచ్చునని తెలియవచ్చింది.

మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన వార్తలను కొంతకాలం క్రితం శ్రీ అన్నాదురై విరాకరించారు.

తన పార్టీలో అంతర్గత సమస్యలను తీవ్రతరం చేసే అభిహాలను, కల్పిత కథలను తనిపీ చేయాలని శ్రీ అన్నాదురై వాంచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ, శ్రీ కరుణానిధి ఉపముఖ్యమంత్రి పదవిని చేబడితే తక్షణమే కాంగ్రెస పునర్విభజనకు దారితీస్తుంది.

(బి. పి. ఎ.)

చర్చలద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారం

స్టువార్డ్ సూచన

లాహోర్, నవంబరు 29

భారత - పాకిస్తాన్‌లు కాశ్మీర్ సమస్యను పరస్పర సంప్రదింపులు ద్వారా పరిష్కరించుకోవాలని, బ్రిటన్ విదేశాంగ మంత్రి మైఖేల్ స్టువార్డ్ విన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

బ్రిటన్ వైఖరి ఈ సమస్య పట్ల 1956 ఏమిటో ఇప్పుడూ అదేనని అన్నారు.

పరక్కా బ్యారేజి విషయమై ఉభయ దేశాల మధ్య ఉన్నట్టుగా యిన వివాదాన్నికూడా సంప్రదింపుల ద్వారానే పరిష్కరించు కోవాలనీ, బ్రిటన్ మధ్యవర్తిత్వాన్ని ఎవరూ కోరలేదని అన్నారు.

కామన్‌వెల్త్ దేశాల నుంచి వచ్చే ప్రవాసుల విషయంలో బ్రిటన్ పెట్టిన ఆంక్షలను స్టువార్డ్ సమర్థించారు.

దుద్దుకుల్లు గ్రామంపై ఉగ్రవాదుల దాడి

రు. 27 వేలు లూటీచేసినట్లు అధికారుల కథనం

హైద్రాబాద్, నవంబరు 30

శ్రీకాకుళంలో ఉగ్రవాదులు మరోచోట దాడిచేసినట్లు యిక్కడకు అందిన అధికార సమాచారం ద్వారా తెలిసింది.

ఉగ్రవాదులు మారణాయుధాలు ధరించి. గత బుధవారం శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం సర్కిల్‌లోవున్న కురుపాం పోలీసు స్టేషన్ హద్దులోని దుద్దుకల్లులో లీగల రామమూర్తి యిల్లు దోచి 27400 విలువ చేసే బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బు ధాన్యం దోచారని యీ సమాచారంలో తెలియచేశారు.

అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు, పార్వతీపురం డి యస్.పి. ఐ యీ కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

సారస్వత పరిషత్తు తెలుగు విశారద పరీక్షలు

విజయవాడలో

విజయవాడ, డిసెంబరు 1

ఆంధ్ర సారస్వత పరిషత్తు (హైద్రాబాద్) వారి తెలుగు విశారద పరీక్షలు ఈ నెల 14, 15 తేదీలలో కాకరపర్తి భావనారాయణ కళాశాలలో జరుగగలవని పరిషత్తు స్థానిక వ్యవస్థాపకులు శ్రీ వి. శ్యామసుందరదేవ్ తెలియజేస్తున్నారు. పరీక్షార్థులు "వి. శ్యామసుందర దేవ్, హిందీ నికేతన్ - పున్నమ్మ తోట, విజయవాడ-2" అను వారి వద్దనుండి హాల్ టిక్కెట్లు పొందవచ్చును.

శ్రీ ఎన్. ఎస్. శాస్త్రి డిప్యుటేషన్ పై నేపాల్‌కు బదిలీ

విజయవాడ, నవంబరు 30

విజయవాడ పి అండ్ టి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఎన్. ఎస్. శాస్త్రి నేపాల్‌కు వెడుతున్నందున నేడు తన పదవి బాధ్యతలను అప్పగించారు.

అయన డిప్యుటేషన్‌పై నేపాల్‌కు బదిలీ అయ్యారు. 1964 ఆగస్టులో అయన ఇక్కడ పదవీ బాధ్యతలను స్వీకరించారు. డిసెంబరు 2 వ వారంలో అయన నేపాల్ వెళ్ళగలరని తెలుస్తున్నది.

కుటుంబ నియంత్రణ విస్తరణ

ప్రధాని ప్రసంగం

చండీఘర్, నవంబర్ 30

కుటుంబ నియంత్రణ అవసరమున్న ప్రాంతాలను చేరుకుని, కుటుంబ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కుటుంబ నియంత్రణ అవశ్యకతను మధ్య తరగతి ప్రజలు మాత్రమే తెలుసుకున్నారని, పేద ప్రజలకు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతనుగురించి తెలియ చేయాలని మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలలో కుటుంబ పరిమితిపై నిర్ణయం చేసేందుకు వ్యక్తుల అభిప్రాయానికే వదలివేయబడుతుంది. అర్థికంగా ఆదేశాలు అభివృద్ధిచెంది వుండటంవలననే ఈ విధంగా చేయబడుతుందని ఆమె అన్నారు.

అయితే భారతదేశంలో మాత్రం అది సాధ్యంకాదు. కుటుంబ నియంత్రణపైననే దేశ అభివృద్ధి ఆధారపడివున్నది. కనుక ఆ విధంగా చేయటం సాధ్యం కాదని శ్రీమతి గాంధీ అన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల మౌన ప్రదర్శన

రాయపూర్, నవంబర్ 29

దాదాపు 200 మంది స్థానిక ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు నేడు మౌన ప్రదర్శన చేశారు. 1968 సంవత్సరంలో జరిగిన సంవత్సరిక పరీక్షలలో యూనివర్సిటీ చేసిన తప్పులను సరిదిద్దుకొనేందుకు వచ్చే జనవరిలో సప్లిమెంటరీ పరీక్షలు జరపాలని వీరు కోరుతున్నారు.

విద్య, సాంకేతిక నిర్వహణకు సంబంధించిన విషయాలపై యూనివర్సిటీ చేసిన తప్పుల వలన అనేక మంది విద్యార్థులు నష్టపోయారని విద్యార్థి యూనియన్ ప్రతినిధి తెలియచేశారు.

లఘు పరిశ్రమలకు రుణాలు

శాసనసభలో మంత్రి వివరణ

హైద్రాబాదు, నవంబరు 29

లఘుపరిశ్రమల సంస్థ సహాయంలో చిన్న తరహా పరిశ్రమను రాజధానిలోను, జిల్లాలోను అభివృద్ధి పరిచేందుకు 1965 ఏప్రిల్‌లో ప్రత్యేక ప్రచారం ప్రారంభమైందని నేడు శాసనసభలో పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు.

ఈ విషయాన్ని శ్రీమతి ఈశ్వరదాయి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

శ్రీ బద్రి విఠల్‌పిట్టి ప్రశ్నకు సమాధానంగా 1965-66లో 5.5 శాతం 1966-67లో 8 శాతం, లఘు పరిశ్రమకు గ్రామీణ పరిశ్రమలకు రుణాలివ్వటం జరిగిందని మంత్రి చెప్పారు.

రాష్ట్ర పరిశ్రమల పట్టం క్రింద ఈ విధంగా రుణాలు పొందిన వారిసంఖ్య 65-66; 66-67 లలో వివిధ జిల్లాలలో ఈ క్రింది విధంగా ఉన్నారని మంత్రి చెప్పారు. శ్రీకాకుళం 145, 49; విశాఖపట్నం 187, 49, తూర్పు గోదావరి 100, 78; పశ్చిమ గోదావరి 79,42, కృష్ణా 304, 77; గుంటూరు 85,29. కర్నూలు 113.52, అనంతపురం 63.30. కడప 71.42; చిత్తూరు 69,34, నెల్లూరు 169.34; వరంగల్ 127,17; ఖమ్మం